ఓట్ల కోసం నోట్లు



పంపిణీలో వైసీపీదే పైచేయి ● మాజీ వలంటీర్లదే కీలకపాత్ర

● కుప్పంలో అత్యధికంగా రూ.5 వేలు

● జీడీనెల్లూరు, పూతలపట్టుల్లో రూ.వెయ్యి చొప్పున

చిత్తూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం జరగనుంది. అప్పుడే ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓట్ల కోసం నోట్ల పంపిణీపై దృష్టి పెట్టారు. ఈ ఐదేళ్ల వైసీపీ నాయకులు పెద్దఎత్తున అక్రమార్జన చేయడంతో పంపిణీ లోనూ వారిదే పైచేయి ఉందని తెలుస్తోంది. ఇటీవల స్వచ్ఛందంగా కొందరు, బలవంతంగా మరికొందరు వలంటీర్లు రాజీనామాలు చేసి వైసీపీ ప్రచారాల్లో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ పార్టీ తరఫున డబ్బు పంపిణీలో ఆ మాజీ వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక అధికార పార్టీ నాయకులు వీరిని వెంట బెట్టుకుని పంపిణీ చేస్తున్నారు. కుప్పం, పుంగనూరు, చిత్తూరు ప్రాంతాల్లో మంగళవారం రాత్రి నుంచే పంపిణీ ప్రారంభించగా.. పలమనేరు, పూతలపట్టు, జీడీనెల్లూరు, నగరి నియోజకవర్గాల్లో గురు, శుక్రవారాల నుంచి పంపిణీ చేసే అవకాశాలున్నాయి.

కుప్పంలో వైసీపీ రూ.5 వేలు

కుప్పం నియోజకవర్గంలో వైసీపీ మూడు విధాలుగా పంపిణీ చేస్తోంది. కుప్పం పట్టణంలో రూ.5 వేలు, మండల కేంద్రాల్లో రూ.4 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.3 వేలు వంతున పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రి నుంచే పంపిణీ ప్రారంభించారు. కుప్పం పట్టణంలో మూడేళ్ల కిందట జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటుకు రూ.5 వేలు పంపిణీ చేసిన వైసీపీ.. ఇప్పుడు దాన్ని తగ్గించలేక కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

● పుంగనూరులో వైసీపీ వాళ్లు రూ.3 వేలు.. టీడీపీ వాళ్లు రూ.1500 చొప్పున మంగళవారం రాత్రి నుంచి పంపిణీ ప్రారంభించారు.

● పలమనేరులో ఇరు పార్టీలు ఎంత పంపిణీ చేయాలనేది ఇంకా నిర్ణయించలేదు. శుక్రవారం నుంచి పంపిణీ ప్రారంభించే అవకాశం ఉంది. డబ్బుల పంపిణీ కోసం ప్రతి 50 ఇళ్లకు ఒకరిని నియమించుకున్నారు. పంపిణీ మొత్తం ప్రక్రియ రెండు గంటల్లో పూర్తి చేసేలా ప్రణాళిక రచించారు.

● చిత్తూరులో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోరు నడుస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ ఇరు పార్టీలూ మంగళవారం రాత్రి నుంచి రూ.2 వేలు చొప్పున పంపిణీ చేస్తున్నాయి.

● జీడీనెల్లూరు, పూతలపట్టులో ఇప్పటివరకు పంపిణీ ప్రారంభించలేదు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ఇరు పార్టీలూ రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందరికీ కాకుండా ఎంపిక చేసిన ఓటర్లకు మాత్రమే రూ.వెయ్యి ఇచ్చేందుకు జీడీనెల్లూరులో వైసీపీ సన్నద్ధమవుతున్నట్లు సమాచారం.

● నగరి నియోజకవర్గం తీరు విచిత్రంగా ఉంది. ప్రస్తుతానికి ఎవరూ ప్రారంభించకపోయినా.. ఎవరు ముందు డబ్బిస్తే ఇంకొకరు దానికి రూ.500 ఎక్కువ ఇద్దామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

● ఇక, కాంగ్రెస్ విషయానికొస్తే.. నగరి, పూతలపట్టు, జీడీనెల్లూరు, పలమనేరు ప్రాంతాల్లో ప్రభావితం చేయగల వ్యక్తులు పోటీ చేస్తున్నారు. ప్రస్తుతానికి ఎక్కడా పంపిణీ ప్రారంభించలేదు. ప్రారంభించే అవకాశాలూ కనిపించడం లేదు.

ఓటర్ల ఫోన్ నంబర్లతో ఏం పని చెప్మా..!

పలమనేరు, మే8 : పలమనేరులో రెండు రోజులుగా ఒక పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి యజమాని ఫోన్ నంబర్లు సేకరిస్తున్నారు. తాము పంపిన డబ్బు ఓటరుకు చేరిందా లేదా అని నిర్ధారించుకునేందుకే అని కొందరు చెబుతుండగా ఆ ఫోన్ నంబరు ఆధారంగా ఓటర్లకు డిజిటల్ పేమెంట్ చేసేందుకు అని మరికొందరు అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటరుకు రూ.1000 మేరకు ఇవ్వగా ఈసారి అది రూ.2వేలు అయ్యిందనే ప్రచారం సాగుతోంది. గతంలో పోలింగ్ బూత్ ఇన్‌చార్జుల ద్వారా పంపిణీ కార్యక్రమాలు చేసే పార్టీలు ఇప్పుడు ఇందుకోసం ప్రత్యేక వ్యక్తులను నియమించుకున్నట్లు సమాచారం. మరో మూడు రోజులు మాత్రమే ప్రచార సమయం ఉన్నందున ఆలోపు పంపిణీ ముగించేందుకు ప్లాన్ చేశారని తెలుస్తోంది.

పోస్టల్ బ్యాలెట్‌కు నేడు కూడా అవకాశం

చిత్తూరు కలెక్టరేట్, మే 8: పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు వినియోగం కోసం గురువారం వరకు గడువు పెంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. ఇప్పటివరకు ఓటు వేయని వారు సంబంధిత ఆర్వో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా వేయాలని సూచించారు. గతంలో 5, 6 తేదీల్లో గడువు ఇచ్చిన ఈసీ ఆ తర్వాత 7, 8 తేదీల వరకు పెంచింది. 12,147 మంది ఓటర్లు ఉండగా బుధవారం వరకు 11,076 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరో 1,071 మంది వినియోగించుకోవాల్సి ఉంది. కాగా, బుధవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మోస్తరుగా నమోదైంది. పుంగనూరులో 1,806, నగరి 1,142, గంగాధరనెల్లూరు 1,540, చిత్తూరు 2,410, పూతలపట్టు 1,476, పలమనేరు 1,776, కుప్పంలో 926 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గాల వారీగా పోలింగ్ వివరాలు..

నియోజకవర్గం పేరు	మొత్తం ఓటర్లు	బుధవారం వరకు నమోదైన ఓట్లు	మిగిలిన ఓట్లు
పుంగనూరు	1961	1806	155
నగరి	1209	1142	67
జీడీనెల్లూరు	1711	1540	171
చిత్తూరు	2828	2410	418
పూతలపట్టు	1596	1476	120
పలమనేరు	1866	1776	90
కుప్పం	976	926	50
మొత్తం	12,147	11,076	1,071

11 మంది డీలర్లు, ముగ్గురు ఎండీయూ ఆపరేటర్ల సస్పెన్షన్

చిత్తూరు కలెక్టరేట్, మే 8: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న 11 మంది రేషన్ డీలర్లు, ముగ్గురు ఎండీయూ ఆపరేటర్లను సస్పెండ్ చేసినట్లు డీఎస్వో శంకరన్ తెలిపారు. వారు ప్రచారాల్లో, ఇతరత్రా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు ఫిర్యాదులు రావడం, విచారణలో వాస్తవమని తేలడంతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షన్మోహన్ సస్పెన్షన్ వేటు వేశారని పేర్కొన్నారు. ఆయా పరిధిలోని కార్డుదారులకు ఇబ్బంది లేకుండా సమీప డీలర్లు, ఎండీయూ ఆపరేటర్ల ద్వారా మే నెల నిత్యావసర సరుకులు అందజేస్తున్నామని తెలిపారు. కాగా, ఏప్రిల్‌లో కార్డుదారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందించని కారణంగా 30మంది ఎండీయూ ఆపరేటర్లకు జీతాలు నిలుపుదల చేస్తూ జిల్లా పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.


ముట్టుకుంటే షాకే!



● జగన్ పాలనలో కరెంటు బిల్లుల బాదుడే బాదుడు

● ఐదేళ్లలో వివిధ పేర్లతో వడ్డన

● లబోదిబోమంటున్న సామాన్య జనం



చిత్తూరు రూరల్ మండలానికి చెందిన భాస్కర్ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 2018లో రూ.175 వచ్చే కరెంటు బిల్లు 2024లో రూ.1,980 వచ్చింది. యూనిట్లేమో తక్కువగా ఉన్నాయి. బిల్లు మాత్రం పది రెట్లు పెరిగింది. వచ్చే కూలి కరెంటు బిల్లులకు సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.



చిత్తూరు రూరల్ మండలం అనంతాపురానికి చెందిన మార్కొండకు గతంలో ప్రతినెలా రూ.200 నుంచి రూ.250 మధ్య కరెంటు బిల్లు వచ్చేది. ఇప్పుడు రూ.500 దాటుతోంది. సగానికి సగం పెరిగింది. ట్రూఅప్, ఫిక్స్‌డ్ ఛార్జీలంటూ బిల్లుల్లో చాలానే కనిపిస్తున్నాయి. వాడిన కరెంటు కన్నా అదనపు ఛార్జీలే ఎక్కువగా ఉంటున్నాయి.

చిత్తూరు నగరానికి చెందిన మణి వృత్తి రీత్యా రజకుడు. బట్టలు ఉతికి, ఇస్త్రీ చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గతంలో ఆయనకు నెలకు రూ.600 విద్యుత్ బిల్లు వచ్చేది. ఇప్పుడు రూ.1,300 దాటుతోంది. నెల సంపాదన కరెంటు బిల్లుకే సరిపోతోందని ఆవేదన చెందుతున్నాడు.

చిత్తూరు రూరల్, మే 6: విద్యుత్ బిల్లులు చూసి వినియోదారులు బెంబేలెత్తిపోతున్నారు. జిల్లా పరిధిలోని గృహ, వాణిజ్య, పరిశ్రమల సర్వీసులపై ఇంధన సర్దుబాటు, ట్రూఅప్, ఈడీ(ఎలక్ట్రిసిటీ డ్యూటీ) పేరిట సుమారు రూ.575 కోట్ల మేర ప్రజల నుంచి ప్రభుత్వం అదనంగా వసూలు చేస్తోంది. యూనిట్‌కు కొంత మొత్తం నిర్ణయించి విడతల వారీగా వడ్డిస్తోంది. ట్రూ అప్ చార్జీల పేరిట 2014-15 నుంచి 2018-19 మధ్యకాలంలో వినియోగించిన విద్యుత్‌కు ఛార్జీలు వసూలు చేయడం మొదలు పెట్టింది. తర్వాత ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.35 నుంచి రూ.40 ప్రతినెలా వసూలు చేస్తున్నారు. సర్‌చార్జీల పేరిట రూ.25 వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతినెలా రూ.150 అదనంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో..
విద్యుత్ సర్వీసుల వివరాలిలా...

గృహ సర్వీసులు:	13.73 లక్షలు
పరిశ్రమలు :	31 వేలు
వాణిజ్యం :	1.62 లక్షలు
ప్రభుత్వ సర్వీసులు :	46 వేలు
గ్రామీణ నీటి సరఫరా :	14 వేలు
హెచ్‌టీ సర్వీసులు :	1,920
మొత్తం :	19.55 లక్షలు

● **రూ.6 పైసల నుంచి రూపాయి వరకు...**

టీడీపీ ప్రభుత్వ హయాంలో గృహ, వాణిజ్య, పరిశ్రమల సర్వీసులకు ఈడీ కింద యూనిట్‌కు రూ.6 పైసలు వసూలు చేసేవారు. ఈ మొత్తం ప్రభుత్వానికే వెళుతుంది. వైసీపీ సర్కార్ వచ్చాక గృహ సర్వీసులకు రూ.6 పైసలు అట్లాగే ఉంచినా వాణిజ్య, పరిశ్రమల సర్వీసులకు యూనిట్‌కు రూపాయి చేసింది. ఇలా పెంచినప్పటి నుంచి సదరు సర్వీసులకు రూ.75 కోట్లు అదనంగా భారం పడింది.

● **ఫిక్స్‌డ్ ఛార్జీల పేరుతో..**

టీడీపీ ప్రభుత్వ హయాంలో గృహ సర్వీసులకు ఫిక్స్‌డ్ ఛార్జీలు ఉండేవి కావు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గృహ సర్వీసులకు సంబంధించి కిలోవాట్‌కు రూ.10 వసూలు చేస్తున్నారు. సగటున ఫిక్స్‌డ్ ఛార్జీల రూపేణా అదనంగా రూ.50 చెల్లించాల్సి వస్తోంది. ఇప్పటి వరకు రూ.17 కోట్లకు పైగా వినియోగదారుల నుంచి విద్యుత్‌శాఖ వసూలు చేసింది.

● **ఐదేళ్లలో రూ.575 కోట్లు భారం**


వైసీపీ అధికారంలోకి వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది. దాంతో వదిలిపెట్టకుండా సర్దుబాటు పేరిట వినియోగదారులు షాక్ తినేలా చేశా రు. గృహ కనెక్షన్లకు సంబంధించి చాలా మంది వినియోగదారులు బిల్లులు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఐదేళ్లలో వినియోగదారులపై రూ.575 కోట్లు అదనంగా భారం పడింది.

● **టీడీపీ ప్రభుత్వంలో ఎంత వాడితే అంతే కట్టేవారు...**

2018లో టీడీపీ ప్రభుత్వంలో వినియోగదారులు వాడిన యూనిట్లతోపాటు అదనంగా విద్యుత్ సుంకం రూ.4.50 మాత్రమే వసూలు చేసేవారు. దీంతో బిల్లు భారంగా మారేది కాదు. పైగా ఎంతవాడితే అంత బిల్లు చెల్లిస్తున్నారు కాబట్టి బాధ ఉండేది కాదు. 75 యూనిట్లకు రూ.240 వచ్చేది. ఇందులోనూ కస్టమర్ ఛార్జీలు 40, ఛార్జీ 195, సుంకం రూ.4.5 ఉండేది.



2018లో టీడీపీ ప్రభుత్వంలో వచ్చిన కరెంటు బిల్లు



2024 బిల్లులో అదనపు ఛార్జీలు



2024లో వచ్చిన కరెంటుబిల్లు

● **వైసీపీ ప్రభుత్వంలో అదనపు ఛార్జీలే ఎక్కువ..**

వైసీపీ ప్రభుత్వంలో వినియోగదారుడు వినియోగించుకున్న విద్యుత్ కన్నా అదనపు ఛార్జీలే ఎక్కువ చెల్లించాల్సి వస్తోంది. వినియోగదారుడు 62 యూనిట్లు వాడితే బిల్లు రూ.153 రావాలి. అయితే ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.80. కస్టమర్ ఛార్జీలు రూ.30, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూ.3.72, ఎఫ్‌పీపీసీఏ ఛార్జీలు 69.60, సర్ ఛార్జీలు రూ.25, ట్రూఅప్ ఛార్జీలు రూ.26.97 అంటే అదనంగా బిల్లు కన్నా రూ.235 వసూలు చేస్తూ వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు.

భువనేశ్వరి యుద్ధ భేరి!

కదం తొక్కిన కుప్పం నారి ● గ్రామగ్రామాన నీరా'జనం'



రామకుప్పంలో ప్రజలతో మమేకమైన భువనేశ్వరి

కుప్పం, మే 8: 'ఓటు మన ఆయుధం, ఈనెల 13న జరిగేది యుద్ధం. గురిచూసి ఆయుధం వదలాలి. ఫ్యాను రెక్కలు ఊడి కింద పడాలి' అంటూ తన భర్త చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పం గడ్డమీద నిలబడి నారా భువనేశ్వరి మోగించిన యుద్ధభేరి ఇది. ఆమె భేరీ నినాదానికి, ఉద్రేకమైన కుప్పం నారి అడుగడుగునా కదం తొక్కింది. ఐదేళ్ల తమ కష్టాలు తలచుకుని, రాబోయే 'చంద్ర' రాజ్యాన్ని మనసున నిలుపుకుని గ్రామగ్రామానా ఆమెపై ప్రజల అభిమానం పోటెత్తింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి శాంతిపురం మండలం బెల్లకోగిలలో మొదలైన ఆమె రోడ్ షోలు, రెండో రోజైన బుధవారం రామకుప్పం మండలం మీదుగా కుప్పం మండలం కంగుంది, దాసేగౌనూరు మీదుగా కొనసాగి తంబిగానిపల్లెలో ముగిసింది. ముందుగా నిర్ణయించిన రూట్ మ్యాప్ మార్గంలోనే కాదు, అడుగడుగునా వెల్లువెత్తిన అభిమానం చూసిన భువనేశ్వరి అదనపు గ్రామాలనూ సందర్శించారు. ఇలా రామకుప్పం మండలంలో షెడ్యూల్‌లో లేని సుమారు పది గ్రామాలను చుట్టేశారు. ఎక్కడా తడబడకుండా వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టారు. ముఖ్యంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ గురించి ప్రభుత్వ మోసపూరిత కుట్రను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను ప్రశ్నించారు. క్రమేణా భువనేశ్వరిలో వచ్చిన ఈ మార్పు పార్టీ శ్రేణులను ఉత్తేజితులను చేసింది. రాష్ట్రమంతా పర్యటించే క్రమంలో చంద్రబాబు ప్రచారానికి తరచూ రాలేకపోతున్న లోటు తీరినట్లుగా వారు ఇప్పుడు భావిస్తున్నారు.

అలుపెరగని పలకరింపు

గతంలో భువనేశ్వరి కుప్పం పర్యటనకు వచ్చినప్పుడు ఒక ట్రెండు కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అదీ మండల కేంద్రాలు, ఈ సమీప గ్రామాల్లో మాత్రమే. పొద్దు వాలకుండా ఆయా కార్యక్రమాలు ముగించేసి బస చేరేవారు. ఈసారి ఆమె మారుమూల గ్రామాలు సైతం పర్యటించారు. మంగళవారం రాత్రి 8.30 గంటలకు రోడ్డుషో ప్రారంభమై, 10 గంటలకు ముగిసింది. మంగళవారంనాడు ఉదయం పదిన్నర గంటలకు కుప్పం నుంచి బయలుదేరిన ఆమె రామకుప్పం మండలంలోని మూలమూలనున్న గ్రామాలను సైతం చుట్టేశారు. ఆ మండల కేంద్రం నుంచి 30కిలోమీటర్లకుపైగా దూరాన ఉన్న వీర్నమలతాండాలో మహిళలతో సమావేశమయ్యారు. రెండో రోజూ ఆమె పర్యటన ముగిసే సరికి రాత్రి పది గంటలైంది. ఎక్కడా అలుపెరగకుండా ప్రసంగాలు చేశారు. చిరునవ్వుతో ప్రజలను, కార్యకర్తలను, అభిమానులను పలకరించారు. రెండు రోజుల భువనేశ్వరి పర్యటన టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపింది.

తమ్ముడు తోడుగా: ఈసారి ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచారానికి అక్క భువనేశ్వరితో కలిసి వచ్చారు. రోడ్ షోల పొడవునా ఆమె వెంటే ఉన్నారు. అక్కడక్కడా మాట్లాడారు. ఆయన్ను చూడడానికి జనం పోటీ పడ్డారు.

22 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్, మే 8: జిల్లాలో మంగళవారం ఉదయం 8నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకు 22 మండలాల్లో వర్షం కురిసింది. పుంగనూరులో 62.2మి.మీ, గుడుపల్లి 53.2, కుప్పం 52.4, యాదమరి 37.4, వి.కోట 34.2, బైరెడ్డిపల్లి 32.4, పలమనేరు 27.6, శాంతిపురం 25.2, పెద్దపంజాణి 24, గంగవరం 23.6, తవణంపల్లి 22.4, చౌడేపల్లి 18.2, రామకుప్పం 18.2, సోమల 16.4, సదుం 12.4, చిత్తూరు 12.4, గుడిపాల 10, బంగారుపాళ్యం 7.2, పూతలపట్టు 6.8, రొంపిచెర్ల 5.2, పులిచెర్ల 4, జీడీ నెల్లూరులో 0.8 మి.మీ వర్షపాతం నమోదైంది. కాగా, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి చేరుకున్నాయి. వాతావరణం చల్లబడడంతో వేడిమి నుంచి ప్రజలు ఉపశమనం పొందారు.

సబ్ రిజిస్ట్రార్, జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

చిత్తూరు కలెక్టరేట్, మే 8: పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కుప్పం సబ్ రిజిస్ట్రార్ వెంకట సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్ బాబులపై సస్పెన్షన్ వేటు పడింది. కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం వీరు ఒక మహిళ నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం విదితమే. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న వీరిద్దరిపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ గిరిబాబు ఆదేశాల మేరకు బుధవారం జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు సస్పెన్షన్ వేటు వేశారు. ఇన్‌చార్జులుగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్‌ను కుప్పం సబ్ రిజిస్ట్రార్‌గా, పుంగనూరు జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ నాయుడును జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లాకు అదనంగా 2,300 ఈవీఎంలు

చిత్తూరు కలెక్టరేట్, మే 8: జిల్లాకు 2,300 ఈవీఎంలు అదనంగా వచ్చాయి. వాటిని బుధవారం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేశారు. చిత్తూరు పార్లమెంటు స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో రెండో ఈవీఎం వినియోగం అనివార్యమైంది. ఇదివరకే అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,300, పార్లమెంటు స్థానం కోసం 2,300 ఈవీఎంలు రాగా, ప్రస్తుతం అదనంగా మరో 2,300 వచ్చాయి. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను అనుసంధానం చేసి ఈవీఎంలను సిద్ధం చేశారు.

వాహనం ఢీకొని యువకుడి మృతి


మృతిచెందిన వెంకటేష్

శ్రీరంగరాజపురం, మే 8: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని 49.కొత్తపల్లె బీసీ కాలనీలో నివాసముంటున్న వెంకటేష్ (24) ద్విచక్ర వాహనంలో మంగళవారం రాత్రి అగరమగళం వెళుతున్నాడు. కొటార్లపల్లి వద్ద చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుళాయిప్ప తెలిపారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.02 కోట్లు

తిరుమల, మే 8 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.02 కోట్లు లభించింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ మంగళవారం పరకామణి లెక్కించి, బుధవారంఉదయం ప్రకటించింది. మంగళవారం65,146మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 25,306 మంది తలనీలాలు సమర్పించారు.

22న శ్రీనృసింహ జయంతి: శ్రీవారి ఆలయంలో ఈనెల 22న నృసింహజయంతి జరుగనుంది. ఏటా వైశాఖమాసం స్వామి నక్షత్రంలో నృసింహజయంతిని నిర్వహిస్తారు. యోగనరసింహస్వామి మూలమూర్తికి ఈసందర్భంగా అభిషేకం చేస్తారు. వైశాఖ మాస ఉత్సవాల్లో భాగంగా తిరుమల వసంతమండపంలో మధ్యాహ్నం3 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు నరసింహస్వామి వారి పూజనిర్వహిస్తారు. ఎస్వీబీసీలో ప్రత్యక్షప్రసారం చేయనున్నారు.

తిరుమలేశుడి సేవలో ప్రముఖులు


శ్రీవారి ఆలయం ముందు నైనా జైస్వాల్

తిరుమల, మే8 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. తమిళనాడు మంత్రి రామచంద్రన్, ఇండియన్ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్ ఉన్నారు. ఈమేరకు వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.

బస్సుల్లోనూ బాదుడే!

- వైసీపీ పాలనలో మూడుసార్లు ఆర్టీసీ చార్జీల పెంపు
- నష్టాల పేరుతో ఒకసారి, డీజిల్ సెస్సు అంటూ రెండుసార్లు వడ్డింపు



చిత్తూరు రూరల్, మే 8: గడిచిన ఐదేళ్ల జగన్ పాలనలో ఆదాయం కోసం అన్ని రంగాలనూ బాదేశారు. ఇందులో ఆర్టీసీ ఒకటి. ఐదేళ్ల పాలనలో ముచ్చటగా మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. గతంలో కనీస ఛార్జీ రూ.5 ఉన్న దాన్ని ప్రస్తుతం రూ.15 చేశారు. కనీసం రూ.30 పెట్టుకుంటే గాని బస్సు ఎక్కలేని పరిస్థితి.

● తొలి ఏడాదిలోనే ఒకసారి

అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది 2019 డిసెంబరులో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీ ఛార్జీలు పెంచింది. కొన్ని సర్వీసులకు కి.మీ 10 పైసలు, కొన్ని సర్వీసులకు 20 పైసలు చొప్పున వడ్డించారు. ఎక్స్‌ప్రెస్, డీలక్స్, అల్ట్రాడీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణించే వారికి భారం బాగా పెరిగింది.

● 2022లో రెండోసారి

డీజిల్ సెస్, భద్రతా సుంకంతోపాటు కిలోమీటరు చొప్పున 2022 ఏప్రిల్ 14న రెండోసారి ఛార్జీలు పెంచారు. ప్రధానంగా పల్లెవెలుగు ఛార్జీలు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపారు.

● మూడు నెలల్లోపే మూడోసారి

డీజిల్ సెస్ పేరుతో మూడు నెలలలోపే 2022 జూన్ 30న మరోసారి జగనన్న బాదేశారు. పల్లెవెలుగు బస్సుల్లో 35 నుంచి 60 కి.మీ వరకు అదనంగా రూ.5, 61 నుంచి 70 కి.మీ వరకు రూ.10, 100 కి.మీ దాటితే రూ.20 సెస్ విధించారు.

జిల్లాలో బస్సుల వివరాలు...

మొత్తం బస్సులు సంఖ్య:	371
ఎక్స్‌ప్రెస్:	93
సప్తగిరి ఎక్స్‌ప్రెస్ :	24
పల్లెవెలుగు:	221
సూపర్ లగ్జరీ:	28
అల్ట్రా డీలక్స్:	1
ఏసీ బస్సులు:	4

పెరిగిన ఛార్జీలు ఇలా...(రూ.లలో)

సర్వీసులు	టీడీపీలో	వైసీపీలో
చిత్తూరు-తిరుపతి	90	110
పలమనేరు-చిత్తూరు	55	70
చిత్తూరు-కుప్పం	155	170
చిత్తూరు-బెంగుళూరు	210	225
చిత్తూరు-వేలూరు	45	55
చిత్తూరు-పూతలపట్టు	20	30

వచ్చిన లాభంలో సగం ఛార్జీలకే సరిపోతోంది

నాకు ఇద్దరు పిల్లలు. మా ఆయన యాక్సిడెంట్‌లో చనిపోయారు. ప్రతిరోజు పలమనేరు, బంగారుపాళ్యం, చిత్తూరులకు వచ్చి కూరగాయలు అమ్మి పిల్లలను చదివించుకుంటున్నాను. టీడీపీ ప్రభుత్వంలో కన్నా ఇప్పుడు బస్సు ఛార్జీలు విపరీతంగా పెంచేశారు. కూరగాయలు అమ్మగా వచ్చిన లాభంలో సగం బస్సు ఛార్జీలకు సరిపోతా ఉంది. చంద్రబాబు వస్తే ఆడోళ్లకు ఆర్టీసీలో ఫ్రీ అంటున్నారు. ఆయనకే నా ఓటు వేస్తా.

- రమణమ్మ, కూరగాయాల వ్యాపారి, పలమనేరు

ఛార్జీల డబ్బుతో చీటీ వేసుకుంటా..

నేను పలమనేరులో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిని. నాకు రూ.13 వేలు జీతం వస్తావుంది. ప్రతి రోజు వెళ్లివస్తున్నా. నెలకు రూ.3,640 బస్ ఛార్జీలకు ఖర్చు అవుతోంది. వచ్చిన జీతంలో 40 శాతం ఛార్జీలకు పోతావుంది. జీవనం కష్టంగా మారుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ చేస్తామని హామీ ఇచ్చారు. ఆయనే సీఎం అయితే ప్రతినెలా రూ.3,640 మిగులుతుంది. దాంతో ఒక చీటి వేసుకొని సేవింగ్ చేసుకుంటా.

- అవుట్ పోర్సింగ్ ఉద్యోగిని


60 వేల ఓటరు స్లిప్పులు వెనక్కొచ్చాయ్!

తిరుపతిలోని 3లక్షలమంది ఓటర్లలో 80 శాతానికే పంపిణీ - చేరనివారిలో భారీగా ఫేక్ ఓటర్లు

తిరుపతి, మే 8 (ఆంధ్రజ్యోతి): తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3.02 లక్షల మంది ఓటర్లు వుండగా అందులో బుధవారం నాటికి కేవలం 2.40 లక్షల మందికి మాత్రమే ఓటరు స్లిప్పులు అందాయి.మిగిలిన 20 శాతం అంటే 60 వేలమందికి పంపిణీ కావాల్సిన స్లిప్పులు కార్యాయాలకు వెనక్కు వచ్చాయి. అంటే అందులో అధిక శాతం బోగస్ ఓట్లుగా భావించాల్సి వస్తోంది.ఈనెల 1వ తేదీ నుంచీ జిల్లా వ్యాప్తంగా ఓటర్లకు అధికార యంత్రాంగం స్లిప్పులను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. స్లిప్పుల పంపిణీకి బుధవారం చివరి రోజు. అయితే తిరుపతి నియోజకవర్గంలో 3,02,503మంది ఓటర్లకు గానూ బుధవారం సాయంత్రానికి 2,41,133 మందికి మాత్రమే స్లిప్పులు చేరాయి. అంటే 79.71 శాతం మందికే ఓటరు స్లిప్పులు అందాయి.మిగిలిన 61,370 మందికి స్లిప్పులు చేరలేదు. ఇళ్లకు తాళాలు వేసుకుని బయట ప్రాంతానికి వెళ్ళిన వారు, ఇతర ప్రాంతాలకు నివాసం మార్చిన వారు, డబుల్ ఎంట్రీలు, మృతులు, బోగస్ ఓటర్లు వంటి కారణాలతోనే ఇంతమందికి స్లిప్పులు అందకుండా పోయే అవకాశముంది. అయితే ప్రాక్టికల్‌గా చూస్తే వేసవి సెలవుల్లో స్వస్థలాలకు, బంధువుల ఊళ్ళకు, టూర్లకు వెళ్ళే కుటుంబాలు అత్యల్పంగానే వుంటాయి. శాశ్వతంగా నివాసం మార్చిన వారు కూడా తక్కువే. ఓటర్ల జాబితా నుంచీ తొలగని మృతుల పేర్లు సైతం స్వల్పంగానే వుంటాయి. డబుల్ ఎంట్రీలు, దొంగ ఓటర్లే అధికంగా వుండే అవకాశముంది. ఓటర్ల జాబితా సవరణలు చేపట్టినప్పటి నుంచీ ప్రతిపక్షాలు తిరుపతిలో భారీగా దొంగ ఓట్లు చేర్చారని ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. కిందిస్థాయి అధికారుల నుంచీ ఎన్నికల కమిషన్ దాకా అసంఖ్యాకంగా ఫిర్యాదులు చేశారు. ఈ ఆరోపణలు, ఫిర్యాదులూ నిజమేనని ఇపుడు 61 వేల స్లిప్పులు మిగిలిపోవడాన్ని బట్టి అనుమానించాల్సి వస్తోంది.జిల్లాలో మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో 90శాతానికి పైగా ఓటర్లకు స్లిప్పులు అందాయి.కేవలం తిరుపతిలోనే 20 శాతానికి మించి ఓటర్లకు స్లిప్పులకు చేరకుండా అధికారుల వద్దే మిగిలిపోయాయి. వీటిని ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ కేటగిరీల్లో విభజించి బీఎల్‌వోలు తహసిల్దారుకు, ఆయన కలెక్టర్‌కు జాబితా అందజేయాల్సి వుంది.నిజమైన ఓటర్లు నివాసం మార్చడం లేదా తాత్కాలికంగా ఎటైనా వెళ్ళి వుంటే అలాంటి వారికి పోలింగ్ కేంద్రాల వద్దే పోలింగ్ రోజు స్లిప్పులు అందుబాటులో వుంచుతామని అధికారులు చెబుతున్నారు. అదెలా వున్నా భారీ సంఖ్యలో బోగస్ ఓటర్లు వెలుగు చూసే అవకాశమున్నందున అధికారుల తదుపరి చర్యలు ఎలా వుంటాయో వేచి చూడాల్సి వుంది.

శ్రీకాళహస్తిలో 3250 చీరల సీజ్

- ముగ్గురు వైసీపీ నేతలపై కేసు


శ్రీకాళహస్తిలోని గోదాములో చీరల మూటలను పరిశీలిస్తున్న సీఐ రారాజు

శ్రీకాళహస్తి, మే 8:శ్రీకాళహస్తిలో వైసీపీ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు సిద్ధం చేసిన 3250 చీరలను అధికారులు సీజ్ చేశారు. ఆటో డ్రైవరుతో పాటు ముగ్గురు వైసీపీ నాయకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీఐ రారాజు కథనం మేరకు... శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలోని చెంచులక్ష్మి కాలనీ రోడ్డులో వున్న ఓ గోదాంలో కొందరు చీరలను భారీగా నిల్వ చేసి ఆటోలో తరలించేందుకు సిద్ధమయ్యారు.స్థానికులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ రారాజు సిబ్బందితో అక్కడికి చేరుకుని ఆటోతో సహా రాజీవ్ నగర్ కాలనీ చెందిన ఉదయ్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం అధికారులకు సమాచారం అందించారు. 13 పార్సిల్ మూటల్లో 3250 చీరలున్నట్లు నిర్ధారించారు.వైసీపీ ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి సన్నిహితులైన సలీం, ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ జయశ్యాం, మాజీ సభ్యుడు మున్నా తనను చీరలు తరలించమని చెప్పినట్లుగా ఆటో డ్రైవర్ వాంగ్మూలం ఇచ్చాడు. ఆ ప్రకారం ముగ్గురు వైసీపీ నేతలపై కేసు నమోదు చేసినట్లు సీఐ రారాజు తెలిపారు.

రేణిగుంటలో వైసీపీ చీరల పంపిణీ


రేణిగుంటలో పంచుతున్న చీరలు

రేణిగుంట, మే 8: రేణిగుంటలో వలంటీర్ల సహకారంతో బుధవారం డబ్బు, చీరలను వైసీపీ నాయకులు పంపిణీ చేశారు.రాత్రి వేళల్లో వీధిదీపాలను ఆఫ్ చేయించి మరీ డబ్బులు పంపిణీ చేస్తున్నారు. జీఎం వీధిలో వైసీపీకి చెందిన మహిళలు చీరలు పంపిణీ చేస్తుండగా ఫ్లయింగ్‌స్క్వాడ్ సిబ్బంది పట్టుకునేందుకు ప్రయత్నించగా చీరలు పడేసి పరారయ్యారు.దీంతో ఒక బ్యాగులో ఉన్న చీరలను స్వాధీనం చేసుకున్నారు.

దగ్గుమళ్ల సేవలను ప్రశంసించిన ప్రధాని



వెదురుకుప్పం మండలం ఇనాంకొత్తూరులో చిత్తూరు ఎంపీ అభ్యర్థి టీం ప్రచారం

చిత్తూరు సిటీ, మే 8: ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయే కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు సేవలను ప్రశంసించారు. సామాజిక సేవ చేస్తూ ప్రజల కష్టాలను తీర్చుతున్న దగ్గుమళ్లను అభినందిస్తూ ప్రధాని లేఖ రాశారు. దగ్గుమళ్ల సేవలు దేశానికి అవసరమని తెలిపిన మోదీ తక్కువ కాలంలోనే చిత్తూరు పార్లమెంటు ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా దగ్గుమళ్ల గెలుపు అవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు.

టీడీపీ ఎంపీ అభ్యర్థి టీం ప్రచారం

వెదురుకుప్పం, మే 8: తెలుగుదేశం పార్టీ(కూటమి) చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు టీం బుధవారం వెదురుకుప్పం మండలంలో ఎన్నికల ప్రచారం పార్టీ శ్రేణులతో కలసి చేశారు. ఇనాంకొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను ఇచ్చి తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ క్రమంలో జరగబోవు పోలింగ్‌లో చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వీఎం థామస్ ఇద్దరికీ సైకిల్ గుర్తుపై ఓట్లేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థి టీఎం వెంట కూటమి నాయకులు హాజరయ్యారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి


టిప్పర్ ఢీకొని మృతిచెందిన నరసమ్మ

పాకాల, మే 8: చిత్తూరు - కర్నూలు జాతీయ రహదారిలోని పాకాల మండలం దామలచెరువు హైస్కూల్ గేటులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతిచెందింది. దామలచెరువు పంచాయతీ పోలిశెట్టిపల్లెకు చెందిన నరసమ్మ (90) రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొంది. చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. ఎస్సై మహేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడి బొచ్చు కథేంటి?

- తిరుపతి నగరంలో చర్చగా మారిన జనసేనాని పవన్ ఆరోపణ

'కోడి బొచ్చును కూడా నెలకు రూ.20లక్షలకు అమ్ముకునే కరుణాకరరెడ్డి, వారి అబ్బాయి అభినయరెడ్డి మనకు ఎమ్మెల్యేలుగా కావాలా?' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంగళవారం రాత్రి తిరుపతిలో జరిగిన రోడ్ షోలో చేసిన ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. ఇంతకీ కోడి బొచ్చు కథేంటి? అంటూ నగరంలో పలువురు ఆరా తీయడం మొదలుపెట్టారు. దీంతో కోడి బొచ్చు అంటే.. చికెన్ వేస్ట్ అని తెలుసుకున్నారు. మరోవైపు పవన్ వ్యాఖ్యలను వైసీపీ నేతలు ఖండించక పోవడంతో ఆరోపణలకు మరింత బలం చేకూరుతోంది.

ఇలా మాఫియా చేతుల్లోకి

కొన్నేళ్ల క్రితం మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేవారు. దీనికోసం చికెన్ స్టాల్స్ యాజమాన్యం మున్సిపల్ సిబ్బందికి కొంత మొత్తం ముట్టచెప్పాల్సి వచ్చేది. డబ్బులు ఇవ్వడం ఇష్టంలేని వారు వ్యర్థాలను నిర్మానుష్య ప్రాంతాల్లో పడేసేవారు. తిరుపతితోపాటు సమీప జిల్లాల్లోని చేపల చెరువులు, పందులకు ఆహారంగా వీటిని వినియోగిస్తూ వచ్చేవారు. దీంతో కొందరు రంగంలోకిదిగి చికెన్ స్టాల్స్ యాజమాన్యాన్ని సంప్రదించి, మీకు ఎలాంటి శ్రమ లేకుండా తామే వేస్ట్‌ను ఉచితంగా తీసుకెళతామని చెప్పడంతో షాపుల నిర్వాహకులు అంగీకరించి, వారికి ఇవ్వడం మొదలుపెట్టారు. పైగా తమకు తెలియకుండా ఏ ఒక్క షాపు కూడా చికెన్ వేస్ట్ ఇవ్వకూడదని మున్సిపల్ అధికారులను అడ్డుపెట్టుకుని ఆదేశించారు. ఈక్రమంలో గతంలో తీసుకెళ్లే వారు గొడవలకు దిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఒకవేళ ఎవరైనా పాతవాళ్లకే ఇస్తే, మున్సిపల్ అధికారులతో దాడులు చేయించి దారిలోకి తెచ్చుకునేవారు.

ఏమిటీ చికెన్ వేస్ట్

చెత్తలో కలిసిపోయే కోళ్ల వ్యర్థాలు కూడా వైసీపీ నేతలకు కాసులు కురిపిస్తున్నాయని ప్రచారం జరుగుతోంది. కోళ్లను కోసిన అనంతరం వ్యర్థంగా పడేసే భాగాలను ప్రత్యేక వాహనాల ద్వారా కొందరు చేపలు చెరువులు, పందులకు ఆహారంగా తరలిస్తున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం వీరు ప్రత్యేక వాహనాల్లో చికెన్ షాపుల వద్దకు చేరుకుంటారు. వాహనంలో ముందుగానే ఏర్పాటు చేసుకున్న భారీ ప్లాస్టిక్ డ్రమ్ముల్లో కోళ్లనుంచి తీసిన పేగులు, తల, కాళ్లు, చర్మం, ఈకలు సేకరిస్తారు. ఇలా ఒక్కో ట్రిప్పునకు సుమారు నాలుగు టన్నుల వ్యర్థాలను సేకరిస్తున్నట్టుగా తెలుస్తోంది. వ్యర్థాలను తిన్న చేపలను మనుషులు తింటే క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని వైద్యులు చెబుతున్న మాట.

గాలికొదిలేసిన కార్పొరేషన్

వాస్తవానికి వ్యర్థాలు నగరపాలక సంస్థకు ఆదాయాన్ని తెచ్చిపెట్టేలా ఉండాలి. టెండర్ ద్వారా ఏదైనా ఏజెన్సీకి అప్పగించి చికెన్ వేస్ట్‌ను తీసుకెళ్లే చేయాలి. వారు దానిని వెట్ వేస్ట్ ప్రాసెసింగ్ చేసి.. జంతువులకు ఆహారంగా (మీట్‌మీల్) వినియోగిస్తారు. ఒక కిలో కోడి వ్యర్థాల నుంచి 300 గ్రాముల మీట్‌మీల్ వస్తుంది. కొన్ని కార్పొరేషన్లలో ఇలాంటి విధానం జరుగుతోంది కూడా. తిరుపతి నగరపాలక సంస్థ మాత్రం అలాంటి పనిచేయకుండా అధికార పార్టీ వర్గానికి సహకరించడమేమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

'పాలిసెట్'లో 88 శాతం ఉత్తీర్ణత


కె.సాహిత్ - కె.వెంకటసత్యం - జి.జ్ఞానేష్

తిరుపతి(విద్య), మే 8: పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం గతనెల 27వ తేదీన నిర్వహించిన ఏపీ పాలిసెట్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తిరుపతి జిల్లా విద్యార్థులు 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. 4,436 మంది పరీక్ష రాయగా.. 3,909మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.తిరుపతిలోని విశ్వం స్కూల్లో శిక్షణ తీసుకున్న కె.సాహిత్ 120 మార్కులకుగాను 118 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 25వ ర్యాంకు సాధించి, జిల్లా స్థాయిలో ఒకటో స్థానంలో నిలిచారు. పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు గ్రామానికి చెందిన కె.వెంకటసత్యం 115 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 153వ ర్యాంకు, జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచాడు. నాయుడుపేటకు చెందిన జి.జ్ఞానేష్ 114 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 172వ ర్యాంకు, జిల్లా స్థాయిలో మూడో స్థానం పొందారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు రేపటివరకు తత్కాల్ గడువు పొడిగింపు

తిరుపతి(విద్య), మే 8: ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని ఇంటర్ విద్యామండలి శుక్రవారం వరకు పొడిగించింది. ఈ మేరకు మండలి తిరుపతి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి జీవీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ నెలలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షలకు తత్కాల్ విధానంలో దరఖాస్తు చేసుకునేందుకు బుధవారంతో గడువు ముగియగా, రెండ్రోజులు పొడిగించినట్లు వెల్లడించారు.

ఏపీ ఈసెట్‌కు 36,369 మంది హాజరు

అనంతపురం సెంట్రల్, మే 8: బీటెక్ ద్వితీయ సంవత్సరం ప్రవేశాల కోసం పాలిటెక్నికల్ డిప్లొమా విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ఏపీ ఈసెట్-2024 పరీక్షలకు 36,369 మంది హాజరయ్యారని సెట్ నిర్వాహక కమిటీ చైర్మన్, అనంతపురం జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, కన్వీనర్ భానుమూర్తి తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 37,767 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని, 96.30 శాతం మంది హాజరయ్యారని తెలిపారు.

వేసవి రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, మే 8 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల్లో ఆయా ప్రాంతాలకు వెళ్లి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. మే 10న సికింద్రాబాద్- ఖుర్దారోడ్ (07129), మే 11న ఖుర్దారోడ్- సికింద్రాబాద్ (07130), సికింద్రాబాద్- ఖుర్దారోడ్ (07131), సికింద్రాబాద్- నర్సాపూర్ (07133), నర్సాపూర్- సికింద్రాబాద్ (07134), మే 12న ఖుర్దారోడ్- సికింద్రాబాద్ (07132), మే 13, 20 తేదీల్లో సంబల్‌పూర్- కాచిగూడ (08323), మే 14, 21 తేదీల్లో కాచిగూడ- సంబల్‌పూర్ (08324), మే 15, 22, 29, జూన్ 5న ఎస్ఎస్ఎస్ హుబ్బళ్లి- నహర్లగన్ (07387), మే 11, 18, 25, జూన్ 1, 8 తేదీల్లో నహర్లగన్- హుబ్బళ్లి (07388) ప్రత్యేక రైలును నడుపుతున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు.

టీడీపీ చిత్తూరు పార్లమెంటు కార్యదర్శిగా మోహన్‌రెడ్డి

తిరుచానూరు, మే 8: టీడీపీ చిత్తూరు పార్లమెంటు జిల్లా కార్యదర్శిగా తిరుచానూరు మాజీ వార్డు మెంబరు మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం టీడీపీ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్ నియామకపత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కేటాయించిన అధ్యక్షుడు సీఆర్ రాజన్, చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసారావుకు ధన్యవాదాలు తెలిపారు.

చిత్తూరు పార్లమెంటు టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా దొడ్ల కరుణాకర్‌రెడ్డి




చంద్రగిరి, మే 8: చిత్తూరు పార్లమెటు టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంటకు చెందిన దొడ్ల కరుణాకర్‌రెడ్డిని నియమిస్తూ ఆపార్టీ పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా దొడ్ల కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో తన సేవలను గుర్తించి తనను అధికార ప్రతినిధిగా నియమించినందుకు చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, సీఆర్ రాజన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.



'ఏం దప్పా.. మేం ముస్టోల్లలా కనబడ్తా వుండామా మీ పాపిస్టి కళ్లకు.. ఎల్లండెల్లప్పా' అని కసిరి తరిమేస్తా వుండారంట జనాలు. 'పది ఎయ్యిలకు తక్కువిస్తే ఊరుకునేది లేదప్పా. మేం తగ్గేదే ల్యా' అని అడ్డం తిరిగి కూర్చుంటా వుండారంట. ఇంతకీ సంగతేంది అంటారా. కుప్పంలో అతికార పార్టీ వోల్లు ముూటలు ఇప్పేశారని బుదారం పద్దన్నే గుప్పుమని పొయ్యింది. సోమారం రేతినింకానే ఓటుకు నాలుగు ఎయ్యిలు పంచడం స్టార్ట్ అయిపొయ్యిందంటా జనాలు చెవులు కొరుక్కునేసినారు. ఇది నిజ్జమేనని నమ్మబలకేవోల్లు ఎక్కువైపొయ్యినారు. నిజిమేందో, అబద్దమేందో ఆ గంగమ్మకు ఎరకకానీ, కుప్పం ప్రజలు మాత్తరం కొండెక్కి కూకునేసినారు. మరీ పల్లెటూల్ల జనాలు అగ్గిమీద గుగ్గిలం అవతా వుండారు. 'కుప్పం టౌనోల్లు అంత తీపి, మేమంటే మేంటే అంత చేదెందుకు మీకు?' అని అతికార పార్టీవోల్లని నిలదీస్తా వుండారంట. కుప్పం నియోజకొర్గంలోని పల్లెటూల్ల ప్రెజల ఆగ్రహానికి కూడా మంచి కారణమే ఉండాది. మొన్న కుప్పం మున్సిపల్ ఎలచ్చన్లలో అతికార పార్టీవోల్లు టౌనోల్లకు ఓటుకు తలా అయిదు ఎయ్యిలు కాసులు పంచేసిండ్లా. అదింకా మర్సిపోలా జనాలు. ఎమ్మెల్లే ఎలచ్చన్లకు కనాకస్టం పది ఎయ్యిలు ఇస్తారని గెట్టిగా డిసైడ్ పొయ్యివుండారు గదా అప్పటినింకా. ఇప్పుడు పది ఎయ్యిలు కాదు కదా, టౌనోల్లకంటే మున్సిపాలిటీ ఎలచ్చన్లలో టౌనోల్లకిచ్చిన కాసుల్లో ఎయ్యి తగ్గించేసి నాలుగు ఎయ్యిలే ఇస్తామంటే ఒల్లు మండదా ఎవుర్కైనా. మల్లీ ఇంకోమాట కూడా ఇనిపిస్తావుండాదప్పా. ఏం లేదు.. ఈ నాలుగు ఎయ్యిలు కూడా ఇస్తావుండేది కుప్పం టౌనోల్లకేనంట. పల్లెటూళ్లల్ల ఓటుకు మూడు ఎయ్యిలే ఇస్తావుండారని ప్రెచారం జరగతా వుండాది. ఈ ప్రెచారంతో అగ్గిమీద గుగ్గిలం అయిపోతా వుండారంట పల్లె జనాలు. పంపకాలకు వొచ్చినోల్లపైన తిరగబడతా వుండారంట. 'పది ఎయ్యిలకు తగ్గేదే ల్యా' అనేసి అల్లు అర్జున్ మాదిర్తో గెడ్డం కింద చెయ్యిపెట్టి తలెగరేస్తావుండారంట. అదప్పా.. సంగతి.

- కుప్పం

ఈ మధ్యనే మాట్లాడాడే.. ఏమైంది?



గ్రామాల్లో ఎవరైనా మరణించారన్న విషయం తెలిస్తేచాలు.. వివిధ పార్టీలకు చెందిన నేతలు పూలమాలలతో వచ్చేస్తున్నారు. నివాళులర్పిస్తున్నారు. 'అన్నా ఏమైంది నాన్నగారికి. ఈ మధ్యనే చూసి మాట్లాడించాను. అంతలోనే ఏం జరిగింది? అయ్యో మంచి వ్యక్తన్నా. పదిమందికి సాయపడాలనుకునేవాడు. మేముండంగానియన్నా మేంచూస్కుంటాం. ఏంభయపడదొద్దు మనపార్టీలోని ఫలానా నేతకు చెప్పి మావంతు తోడ్పాటు అందిస్తాం' అంటూ మృతుల కుటుంబీకులను పరామర్శిస్తున్నారు. ఎన్నికల సమయం కావడంతో మరణించిన వ్యక్తి ఏ పార్టీకి సానుభూతిపరుడో అన్నది కూడా చూడటం లేదు. పరిచయంతో పనిలేదు. ఇదంతా ఎందుకంటే.. మృతుడి కుటుంబసభ్యులతో పాటు వారి బంధువులు, మిత్రులు, తెలిసినవారు దాదాపుగా వందమంది ఒక దగ్గర చేరే అవకాశం ఉంటుంది. తాము వెళ్లడం వల్ల వారిలో తమపార్టీకి సానుకూలత ఏర్పడి ఓట్లుగా మారతాయన్నది వీరి ఆశాభావం. కొన్నిచోట్ల అంత్యక్రియల ఖర్చుకంటూ కొంత మొత్తం కూడా ఇస్తున్నారు.

- గంగాధరనెల్లూరు

జన చైతనం

www.andhrajyothy.com
గురువారం 9 మే 2024

ఛాలెంజ్ ఓటు అంటే...?



ఓటర్ల జాబితాలో పేరున్నా... ఓటు వేసేందుకు అనర్హుడని రాజకీయపార్టీల ఏజెంట్లు సవాలు చేయడాన్ని ఛాలెంజ్ ఓటు అంటారు. ఓటేయడానికి వచ్చిన ఎవరినైనా పోలింగ్ కేంద్రంలోని ఏజెంట్లు అనుమానించి, ఆ వ్యక్తి నకిలీ అని అభ్యంతరం ప్రకటిస్తారు. అది తన ఓటే అని ఓటేయడానికి వచ్చినవారు చెబితే, ఫిర్యాదు చేసిన ఏజెంటు నుంచి రూ.5 డిపాజిట్‌గా అక్కడి అధికారి తీసుకుంటారు. ఆ తర్వాత ఈవీఎంలో గాక బ్యాలెట్ పేపర్ ఇచ్చి రహస్య పద్ధతిలోనే ఓటేయమంటారు. దాన్ని జాగ్రత్త పరుస్తారు. ఆ ఓటరు నకిలీనో కాదో స్థానిక సిబ్బందితో ప్రాథమిక విచారణ జరిపిస్తారు. అతని పేరు, వయస్సు, తండ్రి పేరు, చిరునామా, ఫోటో తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయని నిర్ధారణ అయితే ఆ ఓటును లెక్కింపులోకి స్వీకరిస్తారు. బోగస్ అని తేలితే మాత్రం అధికారులు అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారు.


- తిరుపతి కలెక్టరేట్

కొండలకు గుండు చేసిన స్వామి

● నోరు పారేసుకోవడం తప్ప జీడీనెల్లూరుకు చేసిందేమిటి?

కథనం - వెదురుకుప్పం

మీ కుమార్తెకు ఓటెందుకెయ్యాలి?



'ఎక్సైజ్ మంత్రిగా మీరు మద్యనిషేధం అమలు చేయనందుకా? మీ నియోజకవర్గంలో బెల్టు షాపులను నియంత్రించలేకపోయినందుకా? సారా తయారీ, విక్రయాల కట్టడిలో విఫలమైనందుకా? హామీలను నెరవేర్చనందుకా? అభివృద్ధిని పట్టించుకోనందుకా? కొందరు అవినీతి అధికారులకు.. కొండలు చదునుచేసి కబ్జా చేసిన అనుచరులకు అండగా నిలబడినందుకా? మీరేం చేశారని.. మీ వారసురాలికి ఓటేయాలి' అంటూ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

'పేదలపాలిట మహమ్మారిలా మారిన మద్యాన్ని సంపూర్ణంగా నిషేధించిన తర్వాతే 2024లో ఓట్లు అడుగుతా'

● అనేక సభల్లో జగన్‌రెడ్డి దబాయించి ఇచ్చిన ఈ హామీని ఆయనా అమలు చేయలేదు. ఆయన మంత్రివర్గంలో ఎక్సైజ్ మంత్రిగా పనిచేసిన నారాయణస్వామి నిషేధం గురించి ఎన్నడూ నోరు తెరవలేదు. తమకు బైబిల్, ఖురాన్, భగవద్గీత అనిచెప్పే మేనిఫెస్టోలో ధాటీగా ప్రకటించిన మద్యనిషేధాన్ని కనీసం కూడా అమలు చేయకుండానే వీరు నిస్సిగ్గుగా ఇప్పుడు ఓట్లు అడుగుతున్నారు. మద్యం ధరలు పెంచి, చవకరకం మద్యం షాపుల్లో పెట్టి, ప్రభుత్వమే మద్యం అమ్మి ఇబ్బడి ముబ్బడిగా ఆదాయం పెంచుకునే ప్రణాళికలు వేసి అమలు చేసిన వీరు తమ ముందుకొచ్చి ఓట్లు అడుగుతున్న తీరు చూసి జనం ఔరా అని ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుంచి నారాయణస్వామి పోటీలో లేరు గానీ ఆయన కుమార్తె కృపాలక్ష్మిని బరిలో దించి ఆయనే మొత్తం బాధ్యత భుజాన వేసుకున్నారు. పల్లె పల్లె ఇల్లిల్లూ తిరుగుతున్నారు. నిత్యం జగన్ భజన చేస్తూ, సందు దొరికితే వయసు కూడా మరిచి ఆయన కాళ్లకు నమస్కరిస్తూ, జగన్‌కి తన చర్మంతో చెప్పులు కుట్టిస్తానని చెప్పి దళితుల ఆత్మ గౌరవాన్ని పదవి కోసం తాకట్టు పెకట్టేసిన నాయకుడిగా విమర్శలకు గురవుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి.. తాను చేసిన అభివృద్ధిని చూసి తన కుమార్తెకు ఓట్లేయమని అడుగుతున్నారు. ఇంతకీ డిప్యూటీ సీఎం పదవిలో ఉండి ఆయన జీడీ నెల్లూరు నియోజకవర్గంలో చేసిందేమిటి? సాధించిన అభివృద్ధి ఏమిటి? అనే చర్చ జరుగుతోంది.

డిప్యూటీ సీఎం అయ్యాక మారిన మాట

డిప్యూటీ సీఎం అయ్యాక నారాయణస్వామి మాట మారింది. ఏ చిన్న సమావేశమైనా, ప్రెస్ మీట్ అయినా తొలుత టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్‌కల్యాణ్, ప్రముఖ మీడియా సంస్థల యజమానులను దూషించడం పరిపాటిగా మారింది. అభివృద్ధి.. తన మంత్రిత్వ శాఖకన్నా ప్రతిపక్ష నాయకుల మీద దుమ్మెత్తి పోయడానికే ప్రాధాన్యమిచ్చారు. సొంత పార్టీలోనూ 'పెద్ద' రెడ్లకు భజన చేయడం.. సీఎం కాళ్లపైన పడే ఈయన.. స్థానిక రెడ్లపై నోటి దురుసు చూపుతారనే విమర్శలున్నాయి. దీనిపై స్వపక్షాల్లోనూ ఆక్షేపణలు వచ్చినా.. ఆయన తీరు మారలేదు. ఆయన వ్యవహార శైలితో సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. పెనుమూరుకు చెందిన ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, అతడి వర్గీయులు అసమ్మతిగా మారారు. ఈయనకు టిక్కెట్ రాకుండా ప్రయత్నించారు. అటు ఇటు పోయి చివరికి నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మికి అధిష్ఠానం టికెట్ ఇచ్చింది.

● అక్రమ కేసులతో అణగదొక్కాలని...


తన ఇంటికి రోడ్డు వేయలేదని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రశ్నించిన కార్వేటి నగరం మండలంలోని ఓ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయించి, కేసు నమోదు చేయించారు. వైసీపీలోని వ్యతిరేక వర్గీయులపైనా కేసులు పెట్టించారు. పలు మండలాల్లో మీడియా ప్రతినిధులపైనా అక్రమ కేసులను బనాయించడంలో కీలకపాత్ర పోషించారు. తన మాట వినని తహసీల్దార్లు, ఎస్‌ఐలను తరచూ బదిలీలు చేయించేవారు. అనుకూలంగా ఉన్న వారు ఏం చేసినా వెనకేసుకొచ్చేవారు.

టెండర్ ఓటు అంటే?



ఒక్కోసారి ఓటు వేయడానికి వచ్చేసరికి మీ ఓటు వేసేశారు అని ఎన్నికల సిబ్బంది చెబుతారు. అంటే ఆ ఓటు ఇంకెవరో వేసి వెళ్ళిపోయారన్నమాట. ఇటువంటి సమయంలో ఓటరు తన హక్కును వినియోగించుకోవడానికి తన ఓటు తనే వేస్తానని పట్టుబట్టవచ్చు. ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయచ్చు. వాస్తవంగా ఓటు వేయలేదని నిర్ధారణకు వస్తే ఈవీఎం ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటుకు వేసేందుకు అవకాశం ఇస్తారు. ఈ ప్రక్రియనే టెండర్డ్ ఓటు అంటారు. ఇందుకోసం ప్రతి పోలింగ్ బూత్‌లో 20 చొప్పున బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుతారు. ఇవి బ్యాలెట్ యూనిట్ పైన అమర్చిన వాటిలాగే ఉంటాయి. ఈ బ్యాలెట్‌ను తీసుకుని ఓటరు కంపార్టుమెంట్‌లోకి వెళ్ళి ఓటు వేసి ఆ పత్రాలు కవర్‌లో పెట్టి ప్రిసైడింగ్ అధికారికి అందజేస్తారు. ఆ బ్యాలెట్ పత్రం వెనుక ఇంక్(సిరా)తో టెండర్డ్ బ్యాలెట్ అని రాస్తారు. దీనిని లెక్కింపులో పరిగణనకు తీసుకుంటారు.

- తిరుపతి కలెక్టరేట్


వి.కోటలో మూతపడిన పాలశీతలీకరణ కేంద్రం

● జనం చెవిలో 'స్వామి' పూలు



హామీ: జీడీనెల్లూరు, పెనుమూరు, కార్వేటినగరంలోని పీహెచ్‌సీల స్థాయిని పెంచి 50 పడకల ఆస్పత్రులుగా అభివృద్ధి చేస్తా.

అమలు తీరు: పెనుమూరు, కార్వేటినగరం ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. కార్వేటినగరంలో నిర్మాణ దశలో ఉండగా, పెనుమూరులో పునాది దశలో ఉంది. జీడీనెల్లూరుకు మంజూరు కాలేదు.





హామీ: పెనుమూరు మండలంలోని ఎన్టీఆర్ జలాశయం నుంచి నియోజకవర్గంలోని 32 చెరువులకు నీటిని అనుసంధానిస్తా. పెనుమూరు, గంగాధరనెల్లూరు మండలాల్లో సుమారు 60 వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తా.

అమలు తీరు: ఐదేళ్ల పూర్తయి మళ్లీ ఎన్నికలొస్తున్నా చెరువుల అనుసంధానమనే ఊసే లేదు.

హామీ: పెనుమూరులో పాలిటెక్నిక్ మంజూరు చేయిస్తా.

అమలు తీరు: ఇంతవరకు అతీగతి లేదు.

హామీ: జీడీనెల్లూరు మండలం కలిజవేడు, కొట్రకోన పంచాయతీ మధ్యలో నీవానదిపై లోలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతా.

అమలు తీరు: అధికారులు పరిశీలించారే కానీ పనులు మొదలు కాలేదు. వరదలొస్తే ఆ గ్రామాల ప్రజలు నది దాటేందుకు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం.

హామీ: జీడీనెల్లూరు మండలం మోతరంగనపల్లెలో ఫ్యాక్టరీలను తెచ్చి శ్రీసిటీ తరహాలో అభివద్ధి చేస్తా.

అమలు తీరు: చిత్తూరు- పుత్తూరు రహదారి పక్కనున్న ఈ ప్రాంతంలో ఫ్యాక్టరీల కోసం గతంలోనే స్థలాన్ని కేటాయించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తానన్న ఒక్క లెదర్ ఫ్యాక్టరీని కూడా ఏర్పాటు చేయలేకపోయారు.



హామీ: పచ్చికాపల్లం నుంచి కొత్తపల్లిమిట్ట వరకు రోడ్డు విస్తరిస్తా.

అమలు తీరు: వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం నుంచి దేవళంపేట మీదుగా ఎస్‌ఆర్‌పురం మండలం కొత్తపల్లిమిట్ట వరకు రోడ్డు విస్తరణ పనులు చేయలేదు. కాకపోతే మరమ్మతులు జరిగాయి.

హామీ: కార్వేటినగరం మండలం కృష్ణాపురం, ఎర్రమరాజుపల్లె సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేయిస్తా.

అమలు తీరు: ఇప్పటికీ మంజూరు కాలేదు.

ప్రాజెక్టుల కథ కంచికే...!

హామీ: పాలసముద్రం మండలం నరసింహాపురం సమీపంలో మామిడిమాను మడుగు వద్ద మినీ రిజర్వాయర్ నిర్మిస్తా.

అమలు తీరు: ఈ ప్రాంతంలో పడిన వర్షపు నీరు తమిళనాడుకు తరలిపోతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు నిర్మించి తిరుమలరాజుపురం, కోదండరామాపురం, గంగమాంబాపురం, నరసింహాపురం రైతులకు ప్రయోజనం చేకూరుస్తామన్నా హామీ నేటికీ నెరవేరలేదు.

హామీ: కార్వేటినగరం మండలం దాసరినత్తం వద్ద మినీ రిజర్వాయర్ మంజూరు చేయిస్తా.

అమలు తీరు: ఈ హామీ కూడా కలగానే మిగిలింది.

హామీ: వెదురుకుప్పం మండలం బొప్పలమడుగు సమీపంలో మినీ ప్రాజెక్టు మంజూరు చేయిస్తాను.

అమలు తీరు: ఈ రోజుకూ కార్యరూపం దాల్చలేదు.



క్రీడాకారుల ఆశలు ఆవిరి

హామీ: వెదురుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాకారులకు మినీ స్టేడియం ఏర్పాటు చేయిస్తా.

అమలు తీరు: మండలంలో వివిధ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు చాలా మంది ఉన్నప్పటికీ మినీస్టేడియం కార్యరూపం దాల్చలేదు.

కొండలు చదును చేసేశారు

తనలో ఎంత వెతికినా అవినీతి మచ్చ కనబడదంటారు. విపక్షాలకు సవాళ్లు విసురుతారు. లంచం అడిగారో ఖబడ్దార్ అంటూ అధికారులను హెచ్చరిస్తారు. కానీ, ఆయన అనుచరులు ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేశారు. ఇక, కొండల్ని చదును చేసి మొక్కలు నాటి సొంతం చేసుకున్నారు. దీనికి డిప్యూటీ సీఎం మద్దతు ఉందన్న ఆరోపణలున్నాయి.

● వెదురుకుప్పం మండలం జక్కిదొన ప్రాంతంలో పాండురాజు గుట్ట సుమారు 16.23 ఎకరాల్లో ఆక్రమణలు జరిగాయి. ఆ ప్రాంతంలోనే సర్వే నంబరు 828లో 7.22 ఎకరాల గుట్ట కూడా ఆక్రమణలకు గురైంది. ఎలువల గుట్టనూ ఆక్రమించారు. కొమరగుంట సర్వేనంబరు 269 తదితర చోట్ల గుట్టను చదును చేశారు.


కొమరగుంట వద్ద కొండను తవ్వేశారిలా..

● గంగాధరనెల్లూరు మండలం కొండేపల్లె సమీపంలోని గుట్టలు కరిగిపోతున్నాయి. పోలినాయుడుపల్లె నుంచి చింతారెడ్డిపల్లెకు వెళ్లే దారిలో పక్కనున్న గుట్ట కరిగింది. చిత్తూరు-పుత్తూరు ప్రధాన రహదారిలోని పద్మాపురం బస్టాప్ దగ్గర ఆక్రమణలు జరిగాయి.

● కార్వేటినగరం మండలం భువనేశ్వరి గుట్టను చదును చేసి ఆక్రమించుకున్నారు. మొక్కలు నాటేశారు. విజయమాంబాపురం దగ్గర గుట్టను చదును చేస్తున్నారు. ఇలా బహిరంగంగానే కొండలను గుండు కొడుతున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోలేదు.

● ఎట్టెట్టా

నేను..గానీ.. ఈల గానీ వేస్తే..



నేను గానీ.. ఈల గానీ వేస్తే.. అని వీధుల్లో గారడీ చేసేవారు అంటూ ఉంటారు. సరిగ్గా జగన్ రెడ్డి పాదయాత్రలోనూ, 2019 ఎన్నికల ప్రచారంలోనూ ఊరూరికీ వెళ్లి ఇట్లాగే మాటలు చెప్పారు. వి.కోటలో మూతబడి, తుప్పుబట్టిన సహకార పాల శీతల కేంద్రాన్ని చూసి కన్నీరు పెట్టి, 'నేను అధికారంలోకి రాగానే తిరిగి తెరిపించి నడిపిస్తా..' అని చెప్పారు. కుర్రాడు కదా.. చెప్పింది చేస్తాడేమో అని జనం కూడా నమ్మారు. ఓట్లు గుద్దారు. అంతే ఆ తర్వాత ఆయన జనం నెత్తిన బాదుడే..బాదుడు కార్యక్రమం అమలు చేశాడు. వి.కోట పాల డెయిరీ కత కలికానికి కూడా రాలేదు. తుప్పుబట్టిన యంత్రాలు.. తుప్పలు మొలిచిన ప్రాంగణం.. ఇదిగో ఇలా ఈసురోమంటూ ఉంది 1980లో ప్రారంభించిన పాలడెయిరీ.

- వి.కోట

ఇది.. జగనన్న రోడ్డు

బస్సు దిగుతున్నది చెరువులో అనుకుంటున్నారా.. కాదు కాదు సాక్షాత్తు రోడ్డులోనే. చిత్తూరు-పరదరామి మార్గంలోని ఇరువారం చెక్‌పోస్టు వద్ద రోడ్డుపై చెరువును తలపిస్తున్న గుంత ఉంది. ప్రతిసారీ వర్షం వచ్చినప్పుడల్లా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు గానీ, అధికారులు గానీ తమకు సంబంధం లేదన్నట్లుగా ఉన్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి గుంతలో నీరు చేరింది. దీంతో ఇక్కడ గుంత ఉందన్న విషయం తెలియక చాలా మంది అందులో పడి గాయాలపాలయ్యారు.

- యాదమరి



● ఇదీ సంగతి

జెండా ఎత్తితే రూ.500

పోలింగ్ తేదీ దగ్గరపడే కొద్దీ రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాలను ముమ్మరం చేశారు. తమ గుర్తుకే, తమ పార్టీకే ఓట్లు వేయాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ.. ప్రచార రథాలతో కలసి ప్రచారాలు సాగిస్తున్నారు. పుంగనూరులో ఇటీవల అన్ని రాజకీయపార్టీల్లోనూ నాయకులు, పార్టీ ముఖ్యకార్యకర్తలు మినహా మిగిలిన వారంతా అద్దెజనమే. ఆయా పార్టీల తరఫున జెండా చేతపట్టుకుని వారి టోపీ ధరించి మెడలో కండువాతో నాయకుల వెంట తిరిగితే ఒక్కొక్కరికి సాయంత్రానికి రూ.500 ఇస్తున్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం బిర్యానీ అందిస్తున్నారు. కానీ కొంతమంది అన్ని పార్టీల ప్రచారాల్లోనూ రోజుకో జెండాతో దర్శనమిస్తున్నారు. అన్ని పార్టీలకు వీరి అవసరం ఉండటంతో డిమాండు పెరిగింది.

- పుంగనూరు

ప్రచారానికి అభిమానంతో వచ్చేవాళ్లు

● మా రోజుల్లో...



'అప్పట్లో ఎమ్మెల్యేగా పోటీ చేసే నాయకుడిపై అభిమానం ఉంటే చాలు. ప్రచారంలో అతడి వెంట జనం నడిచి వచ్చేవాళ్లు. అతడి గెలుపునకు కృషి చేసేవాళ్లు. ఇప్పుడు పైసలిస్తేనే ప్రచారానికి వస్తున్నారు' అని పులిచెర్ల మండలం కల్లూరుకు చెందిన టిప్లిన్‌బాషా (87) నాటి రోజులను గుర్తుచేసుకున్నారు. 'నాటితరం ప్రజా ప్రతినిధులు నిరాడంబరమైన జీవితాన్ని గడిపేవారు. ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు పంపకాలు ఉండేవి కావు. ఎన్నికల ఖర్చు వేళ్లమీద లెక్క పెట్టేలా ఉండేది. అప్పట్లో ఎంతోమంది ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారు. ఇప్పటి ఎమ్మెల్యేలు ఖరీదైన కారుల్లో ప్రయాణం చేస్తున్నారు. మా తరం రాజకీయాతో పోల్చి చూస్తే ఇప్పుడు ఎంతో తేడా కనిపిస్తోంది' అని పేర్కొన్నారు.

- కల్లూరు

పలమనేరు
కుప్పం/పుంగనూరు

రెండోరోజూ గాలివాన..రాలిన మామిడి



పలమనేరు మండలంలో గాలీవానకు తోటల్లో రాలిన మామిడి కాయలు

పలమనేరు, మే8 : పలమనేరు మండలంలో రెండు రోజులుగా గాలివానకు మామిడి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. ఈ ఏడాది మండలంలో 30నుంచి 40 శాతం మేరకు మాత్రమే మామిడి చెట్లలో కాపు కాసింది. ఈ నెల 6వ తేదీ సాయంత్రం వీచిన గాలికి, కురిసిన వర్షానికి మండలంలోని మామిడి తోటల్లో 20 శాతం పైగా మామిడి కాయలు రాలి పోయాయి. ఈ క్రమంలో బుధవారం తెల్లవారు జామున 4.30నుంచి 5.15 వరకు భారీవర్షం కురిసింది. ఈ వర్షంతో పాటు ఈదురు గాలులు వీయడంతో మామిడి కాయలు భారీగా నేలరాలాయి. మరో 15రోజుల్లో కోతకు వచ్చే దశలో ఉన్న బేనిషా, తోతాపురి కాయలు రాలిపోయాయి. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.

పుంగనూరులో ఆగని ద్విచక్ర వాహనాల చోరీలు

పుంగనూరు రూరల్, మే 8: పుంగనూరులో రోజు రోజుకూ ద్విచక్రవాహనాలు చోరీలు జరుగుతున్నాయి. అయినా పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నారు. వారం రోజుల క్రితం పట్టణంలోని ఎన్ఎస్‌పేటకు చెందిన ఖలీల్ తన ద్విచక్ర వాహనాన్ని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉంచి అర గంట తర్వాత వచ్చి చూడగా కనిపించలేదు. అలాగే స్థానిక జోగిండ్లుకు చెందిన గాజుల రమణ ద్విచక్ర వాహనం సైతం మున్సిపల్ కార్యాయం వద్దే రెండు రోజుల క్రితం చోరీకి గురైంది. బాధితులకు పోలీసులకు ఫిర్యాదుచేశారు. పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి చోరీలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

వైభవంగా నడివీధి గంగమ్మ జాతర



చౌడేపల్లె, మే8: చిట్రెడ్డిపల్లెలోని నడివీధి గంగమ్మ జాతర బుధవారం వైభవంగా జరిగింది. మంగళవారం రాత్రి మంగళ వాయిద్యాలు, చెక్క భజనల నడుమ అమ్మవారిని గ్రామ వీధుల్లో ఊరేగిస్తూ నడివీధిలో ప్రతిష్టించారు. వేకువజాము నుంచి గ్రామ నలుమూల ఉన్న గ్రామ దేతలకు మహిళలు మంగళవాయిద్యాల నడుమ దివ్వేలు సమర్పించారు. అనంతరం వారం నుంచి పురవీధులలో పూజలందుకున్న బలిపోతుకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి సమ ర్పించారు. భక్తులు అమ్మవారికి గట్టంకుండలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈవీఎంలతో ఓటర్లకు అవగాహన



కుప్పం, మే 8: కుప్పం పురపాలక సంఘంలో బుధవారం టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీలోని 23వ వార్డు గాండ్ల వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించడమే కాకుండా ఈవీఎం మిషన్ల వినియోగంపై అవగాహన కల్పించారు. సైకిల్ గుర్తుపై ఓటేసి చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజారిటీ ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.

మోదీ సభకు తరలిన కార్యకర్తలు



చౌడేపల్లె, మే8: ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు చౌడేపల్లె నుంచి బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివెళ్లారు. బుధవారం మండలంలోని చౌడేపల్లె, పరికి దొన, పుదిపట్ల నుంచి 4 బస్సులలో కలికిరిలో జరిగే మోదీ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కడియాల మనోహర్, ప్రవీణ్, టీడీపీ నాయకులు వినోద్ కుమార్‌రెడ్డి, చంగలరాయుడు, జనసేన నాయకులు హేమంత్ పాల్గొన్నారు.

అభాగ్యులకు అన్నదానం



పలమనేరు, మే8: పలమనేరులోని అభాగ్యులకు సామాజిక కార్యకర్త మధుమోహన్‌రావు అన్నదానం చేశారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, శివాలయం, మార్కెట్, ప్రార్థనా స్థలాలు, బస్సు షెల్టర్ల వద్ద ఉండే అభాగ్యులకు భోజనం అందజేశారు.

నాడు-నేడు పనుల పరిశీలన



బైరెడ్డిపల్లె, మే 8 : బైరెడ్డిపల్లె, పెద్దచెల్లారగుంట జడ్పీఉన్నత పాఠశాలలు, కమ్మనపల్లె ఆదర్శ పాఠశాలలో నాడు-నేడు రెండో దశలో జరుగుతున్న పనులను బుధవారం డీఈవో దేవరాజు పరిశీలించారు. పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత హెచ్ఎంలకు సూచించారు. పోలింగ్ కేంద్రాలుగా వున్న పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం స్థానిక ఎమ్మార్సీలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలిచ్చారు. మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాలు 92శాతం సాధించడంపట్ల ఎంఈవో సుబ్రమణ్యం, హెచ్ఎంలు, ఉపాధ్యాయులను డీఈవో అభినందించారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలి

నగరి మే8: ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలంటూ నగరి పట్టణ టీడీపీ నాయకులు బుధవారం నగరి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు.వైసీపీ ప్రభుత్వం రైతులపై కక్ష్యసాధింపుతో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల భూమికి చెందిన పాస్‌పుస్తకాలలో ముఖ్యమంత్రి ఫోటో వేయడమే గాక భైమికి చెందిన పత్రాలను ప్రభుత్వం వద్ద వుంచుకోవడం దారుణమన్నారు.రైతు తన అవసరానికి భూమి అమ్ముకునే వీలు లేకపోవడమేగాక ఆ భూమిని ప్రభుత్వం తనఖా పెట్టుకునే అవకాశమున్నందున తక్షణం ఆ చీకటి చట్టాన్ని రద్దు చేయాలని వారు తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో నాయకులు రమేష్‌బబాబు జ్యోతి నాయుడు, శ్రీనివాసన్, గుణశేఖర్, కేశవులు, శంకర్, జ్యోతి దొరస్వామి, అశోక్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ..కేసు నమోదు

తవణంపల్లె, మే8: ఇరు వర్గాలు ఘర్షణ పడిన ఘటనపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. తెల్లగుండ్ల పల్లెలో వైసీపీకి చెందిన కృష్ణమూర్తి, రమేష్, వినోద్ అదే గ్రామానికి చెందిన కార్తీక్, భరత్, శివలు ఘర్షణ పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకొన్నారు. పరస్పర ఫిర్యాదు మేరకు ఇరువర్గా లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

శాంతిపురం, మే 8: శాంతిపురం ఐటీఐలో 2024 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నగేష్ తెలిపారు. పదో తరగతి పాస్ లేక ఫెయిలైన వారు ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఏడాది కోర్సులు డీజిల్ మెకానిక్, వెల్డర్, రెండేళ్ల కోర్సులు డ్రాట్ మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెషినిస్ట్, టర్నర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఐటీఐ చిత్తూరులో కౌన్సిలింగ్ ద్వారా సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. 18 నుంచి 26వ తేదీ వరకు కౌన్సెలింగ్ ఉంటుందని వెల్లడించారు. బాలికలకు రిజర్వేషన్ కలదని పేర్కొన్నారు. వెరిఫికేషన్‌కు ఒరిజినల్ ధ్రువపత్రాలతో, రెండు ఫొటోలతో హాజరు కావాలని కోరారు.

విశ్వబ్రాహ్మణ సంఘం అన్నదానం

పలమనేరు, మే8 : పలమనేరులో బుధవారం గంగ జాతర సందర్భంగా గంగమ్మ గుడి వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పేదలకు అన్నదానం చేశారు. పలమనేరు మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్, రాష్ట్రవిశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పవిత్ర పాల్గొన్నారు.

పరిశ్రమలతో వలసలకు అడ్డుకట్ట : భువనేశ్వరి





సమావేశంలో మాట్లాడుతున్న నారాభువనేశ్వరి, హాజరైన గిరిజన మహిళలు

రామకుప్పం, మే 8: కుప్పం ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా పరిశ్రమలు తీసుకొచ్చి వలసలకు అడ్డుకట్ట వేస్తామని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం రామకుప్పం మండల పర్యటనలో భాగంగా పీఎంకేతాండా, వీర్నమలతాండాల్లో ఏర్పాటు చేసిన గిరిజన మహిళల సమావేశంలో ఆమె మాట్లాడారు. కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీ ప్రభుత్వం శ్రద్ధ చూపక పోవడంతో గిరిజనులతో బాటూ అన్ని వర్గాల మహిళలు, యువకులు ఉపాధి కోసం చెన్నై, బెంగళూరు తదితర పొరుగు రాష్ట్రాలలకు వలస వెళ్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకు వచ్చి రాష్ట్రంతో బాటు, కుప్పం నియోజకవర్గ మహిళలు, యువకులు ఉపాధి కోసం వలస వెళ్ల విరివిగా పరిశ్రమల ఏర్పాటుకు చంద్రబాబు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారన్నారు. టీడీపీ పాలనలో మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలన్న ఉద్దేశంతో డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో బాటూ, 23 పథకాలు ఏర్పాటు చేసి అండగా నిలిచారన్నారు. వైసీపీ వచ్చాక ఆ పథకాలన్నింటినీ రద్దు చేసిందన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో అగ్ర భాగం మహిళా సంక్షేమ పథకాలే ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఆవాస గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే ప్రతి పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. భావి తరాల భవిష్యత్తు బాగుండాలంటే మహిళలందరూ ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని కోరారు. ఎల్లప్పుడూ కుప్పం నియోజకవర్గ అభివృద్ధి, ఇక్కడి ప్రజల బాగోగుల గురించి ఆలోచించే చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ మద్దతు పలికి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ సమావేశాల్లో నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ కుప్పం ప్రజలు చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో ఘనవిజయం అందిస్తారన్న నమ్మకం తమకుందన్నారు. ఆయా సమావేశాల్లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పార్టీ కుప్పం ఇన్‌చార్జి మునిరత్నం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. సురేష్‌బాబు, ఆ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్ర నారాయణాచారి, తెలుగురైతు నియోజక వర్గ అధ్యక్షుడు చలపతి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, మాజీ వైస్ఎంపీపీ చిన్నికృష్ణ పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి: అమర్



లక్కనపల్లెలో ప్రచారం చేస్తున్న రఘుచంద్రగుప్తా, గంగవరం మండలంలో అమర్ సమక్షంలో పార్టీలో చేరిన వారు

బైరెడ్డిపల్లె, మే 8 : మండలంలోని లక్కనపల్లె, తీర్థం, దేవదొడ్డి, దాసార్లపల్లె, కడపనత్తం, వెంగంవారిపల్లె, బేలుపల్లె తదితర గ్రామాల్లో బుధవారం టీడీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావును, ఎమ్మెల్యే అభ్యర్థి అమరనాథరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘుచంద్రగుప్తా, స్థానిక టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

గంగవరం: ప్రజావ్యతిరేక విధానాలను అవలం బిస్తూ పన్నుల పేరుతో ప్రజలపై పెనుభారం మోపుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీమంత్రి అమరనాథరెడ్డి పేర్కొ న్నారు. బుధవారం గంగవరం మండలంలోని జంగాల పల్లె, బండమీద జరావారిపల్లె, బండిండ్లు గ్రామల్లో అమరనాథరెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుతోనే భవిష్యత్తు బావుంటుందన్న విషయం ప్రజలు గుర్తించారని తెలిపారు. జూన్‌లో కూటమి ప్రభుత్వం రానుందన్నారు. రాగానే పెన్షన్ రూ.4 వేలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలియజేశారు. చదువుకునే ప్రతిబిడ్డకూ ఏడాదికి రూ.15వేలు, నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తామని వివరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు సోమశేఖర్ గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతాప్ కుమార్‌రెడ్డి, హరిబాబు, ఆలకుప్పం రాజన్న పాల్గొన్నారు.

వి.కోట: టీడీపీ మండల అధ్యక్షులు రంగనాథ్ ఆధ్వర్యంలో ముదరందొడ్డి పంచాయతీ నడమంత్రం గ్రామానికి చెందిన బలరాం, నాగరాజు, వెంకటరత్నం, మహేంద్ర సహా 20 గిరిజన కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండల పరిధి 18 పంచాయతీల్లో టీడీపీ తరపున క్లస్టర్ ఇన్‌చార్జులు ప్రచారం చేశారు.

ముస్లింలకు అండగా చంద్రబాబు: భువనేశ్వరి



ముస్లిం మహిళలతో మాట్లాడుతున్న భువనేశ్వరి

రామకుప్పం, మే 8: టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రంలోని ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా నిలిచారని, భవిష్యత్తులోనూ ఆయన అండగా నిలుస్తారని ఆయన సతీమణి నారా భువనేశ్వరి తెలిపారు. బుధవారం రామకుప్పంలో తనన కలిసిన ముస్లిం మహిళలతో ఆమె కాసేపు ముచ్చటించారు. టీడీపీ పాలనలో రంజాన్‌తోఫా, షాదీముబారక్, మైనారిటీ కార్పొరేషన ద్వారా సబ్సిడీ రుణాలు పంపిణీ తదితర కార్యక్రమాలను అమలు చేశామని ఆమె వారికి గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక అవన్నీ కనుమరుగయ్యాయన్నారు. తిరిగి టీడీపీ అధికారంలోకి వస్తేనే ముస్లింతో బాటూ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. ఎవరో చెప్పే మోసపూరిత మాటలు నమ్మకుండా ముస్లింతా టీడీపీని ఆదరించాలని కోరారు. నాయకులు సలాంసాబ్, ఆదిల్, హనీఫ్‌సాబ్, నియాజ్, అక్బర్‌సాబ్, జలీల్‌సాబ్, నిసార్, చాంద్‌బాషా, ఆసిఫ్, అప్పా, హఫీజ్‌లున్నారు.

టీడీపీలోకి వైసీపీ సానుభూతిపరులు



రామకుప్పం, మే 8: రామకుప్పం మండల పర్యటనలో నారా భువనేశ్వరి సమక్షంలో పలువురు వైసీపీ సానుభూతి పరులు టీడీపీలో చేరారు. పీఎంకేతాండాలో 10కుటుంబాల వారు, మణీంద్రం పంచాయతీ అత్తికుప్పానికి చెందిన వైసీపీ సర్పంచు బంధువు సుభాష్‌రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. భువనేశ్వరి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో నేతలు మునస్వామి, ఆనందరెడ్డి, అంజినేయరెడ్డి, కృష్ణానాయక్, రామలింగారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, జ్ఞానశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాటగంగమ్మకు అమావాస్య పూజలు



బైరెడ్డిపల్లె, మే 8: బైరెడ్డిపల్లె పట్టణంలోని బాట గంగమ్మ ఆలయంలో బుధవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు నాగేంద్ర అమ్మవారికి అభిషేకం చేసి విశేషాలంకరణతో పూజలు జరిపారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు. మహిళలు దీపారాధనలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి కానిస్టేబుల్ జిలానీ కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చిక్కుడుపంటలో నిల్వచేరిన నీరు



బైరెడ్డిపల్లె, మే 8 : మండలంలోని కామినేపల్లె వద్ద ప్రస్తుతం రహదారి పనులు జరుగుతున్నాయి. అయితే పనులు చేస్తున్న వారు నిబంధనలు పాటించకుండా ఎక్కడపడితే అక్కడ తవ్వేయడం వల్ల వర్షపు నీరంతా గ్రామానికి చెందిన రైతు సుబ్రమణ్యం పొలంలోకి చేరిపోయింది. చిక్కుడు తోట మొత్తం నీట మునిగి పోయింది. ఆ నీటితో చిక్కుడు చెట్లు చనిపోయే పరిస్థితి ఉందని తనను ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

పట్టణ ఆరోగ్యకేంద్రాల తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యఆరోగ్య అధికారి

పలమనేరు, మే8: పలమనేరులోని పట్టణ ఆరోగ్య కేంద్రాలను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ప్రభావతి తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. రికార్డులను పరిశీ లించారు. కాకాతోపు ప్రాంత ప్రజల కోసం నిర్మించిన నూతన అర్బన్ హెల్త్ సెంటరును పరిశీలించి వీలైనంత త్వరగా నూతన భవనంలోకి మార్చాలని సూచించారు. అనంతరం పాతపేట సచివాలయాలను సందర్శించారు. ప్రతి బుధవారం తప్పనిసరిగా సచివాలయాల్లో చిన్న పిల్లలకు వ్యాక్సిన్లు వేయాలని ఆదేశించారు. ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కమల్, డాక్టర్ జయభారతి స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. లింగనిర్ధారణ పరీక్షలు చేయ కూడదని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో మలేరియా అధికారి శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ నిరంజన్‌కుమార్, డాక్టర్ ఆశ, సబ్‌యూనిట్ అధికారి జయశంకర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా టీడీపీ



కొత్తపేటలో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

కుప్పం, మే 8: తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి చిరునామా అని ఆ పార్టీ నేతలు అన్నారు. కుప్పం పురపాలక సంఘంలోని కొత్త పేటలో బుధవారం 5వ యూనిట్ 177వ బూత్ ఇన్‌చార్జి సల్మాన్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రం భవిష్యత్తు, కుప్పం ప్రజల భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.గోపీనాథ్, అన్సర్‌బాషా, సర్దార్ బాషా, జాకీర్, ఫైరోజ్, కన్నన్, యూనిట్ ఇన్‌ఛార్జి అప్పు ముఖేశ్, బూత్ ఇన్‌ఛార్జి కృష్ణ, సల్మాన్, అంజి, వరదరాజులు, సుకుమార్, మదన్, ఆనంద్, రఘు, ప్రసాద్, రియాజ్, దిలీప్, ధర్మ, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన నెమలి అటవీ అధికారులకు అప్పగింత



పుంగనూరు రూరల్, మే8: పుంగనూరు మండలం ఏతూరు పంచాయతీ రంగోనిమిట్ట గ్రామశివార్లలో బుధవారం గాయపడిన నెమిలిని గ్రామస్తులు పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా పుంగనూరు ఎస్ఐ మహ్మద్‌రఫీ సిబ్బందితో వెళ్లి నెమిలిని స్వాధీనం చేసుకున్నారు. వైద్యం చేయించాలని అటవీ సిబ్బందికి అప్పగించారు.

కర్ణాటక మద్యం తరలింపు ఇద్దరి అరెస్టు

పుంగనూరు రూరల్, మే 8: స్థానిక నక్కబండకు చెందిన అమరనాథ్, శ్రీను కర్ణాటకలోని తిరివినిమిట్ట నుంచి 90 కర్ణాటక మద్యం టెట్రాప్యాకెట్లు తరలిస్తుండగా బుధవారం అమ్మిగానిపల్లె బస్టాప్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని మద్యం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

కారు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

గంగవరం, మే 8: పలమనేరు - బెంగళూరు జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. గంగవరం అర్బన్ సీఐ చిన్నగోవిందు కథనం మేరకు.. మండలంలోని గంద్రాజుపల్లి గ్రామ సమీపంలోని ఓ ప్రైవేటు హోటల్ వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొంది. తీవ్రగాయాలతో అక్కడికక్కడే చనిపోయాడు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. వివరాలు తెలిస్తే సీఐ 9440796735 నెంబరుకు సమాచారం అందించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీలో చేరిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్



రామకుప్పం, మే 8: రామకుప్పం మండలం ననియాలతాండా పంచాయతీ రామాపురంతాండాకు చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మురుగేష్‌నాయక్ బుధవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎస్టీ సెల్ కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడు కామరాజనాయక్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మనోహర్, మండల కార్యదర్శి సురేష్, యూనిట్ ఇన్‌చార్జీ గజేంద్ర పాల్గొన్నారు.

ఎస్ఈబీ స్టేషన్‌ను తనిఖీచేసిన సెబ్ డిప్యూటీ కమిషనర్



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్

కల్లూరు, మే 8: పులిచెర్ల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌ను బుధవారం రాయలసీమ సెబ్ డిప్యూటీ కమిషనర్ టి.విజయశేఖర్ తనిఖీచేశారు. ముందుగా స్టేషన్ రికార్డులను, వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యం, సంబంధిత వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెబ్ స్టేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది నిస్వార్థసేవలు అందించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకత పాటించా లన్నారు. సెబ్ స్టేషన్‌కు మంచిపేరు, ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ శ్రీనివాసమూర్తి, ఎస్ఐ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత పుంగనూరు కోసం చల్లా బాబును గెలిపించండి



దిగువపల్లె పంచాయతీలో ప్రచారం చేస్తున్న టీడీపీ మహిళలు

రొంపిచెర్ల, ఏప్రిల్ 8: పుంగనూరు ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డిని గెలి పించాలని ఆయన సతీమణి సుప్రియారెడ్డి కోరారు. బుధవారం బొమ్మయ్యగారిపల్లె పంచాయతీ లోని గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సహదేవ, ఈశ్వరయ్య, నారాయణరెడ్డి, సహదేవయ్య, రమణ పాల్గొన్నారు.

చౌడేపల్లె: విజయమే లక్ష్యంగా టీడీపీ కార్యకర్తలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండలంలోని 29ఏ చింతమాకులపల్లె పంచాయతీలో చల్లా రామచంద్రారెడ్డి సోదరి వీణారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవ్యాంధ్ర అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు సీఎం అయితేనే సాధ్యం అని ప్రజలకు వివరించారు. పుంగనూరు అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి చల్లా రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా కమలం పువ్వు గుర్తుపై ఓట్లు వేసి మాజి సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ● దిగువపల్లె పంచాయతీలో అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న టీడీపీ నాయకుల కుటుంబాల మహిళలు ప్రచారం నిర్వహించారు. ● దుర్గసముద్రంలో మైనార్టీ నాయకులు ముస్లింల అభివృద్ధి చంద్రబాబుతోనే అని ప్రచారం చేపట్టారు. ● గడ్డంవారిపల్లె పంచాయతీ, పరికిదొన పంచాయతీలల్లో, ప్రతి గ్రామంలోనూ కార్యకర్తలు ఉత్సహంగా విజయమే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పెన్షన్ రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలియజేశారు. చదువుకునే ప్రతిబిడ్డకూ ఏడాదికి రూ.15వేలు, నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తామని వివరించారు. ప్రజలంతా ఆలోచించి టీడీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీపతిరాజు, పురుషోత్తమరాజు, ప్రదీప్ రాజు, చంద్రవదన, గణి, అమీద్‌ఖాన్, గిరిరాజు, అనిల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడికి నివాళి

చిత్తూరు : రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా బుధవారం రెడ్‌క్రాస్ ఆఫీస్‌లో ఛైర్మన్ రమేష్‌బాబు, కార్యదర్శి సహదేవ నాయుడు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వడదెబ్బ జాగ్రత్తలపై పోస్టర్లను ఆవిష్కరించారు.

నగరిలో అరాచక శక్తిని తరిమికొట్టండి

నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్



టీడీపీలో చేరిన ముస్లిం యువత

నగరి, మే8: నగరికి దాపురించిన అరాచకశక్తిని తరిమి కొట్టాలని నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం నగరి పట్టణంలోని ధర్మాపురం, నగరిపేట, నగరి మండలంలో తడుకు, మునెప్పనాయుడుకండ్రిగ, ఓజికుప్పం, కేజీకుప్పం, ఎంకొత్తూరు, వేలావడి, బుగ్గఅగ్రహారం, దేశూరుఅగరం, కృష్ణారామాపురం, కృష్ణాపురం గ్రామాల్లో భానుప్రకాష్ ప్రచారం నిర్వహించారు. ఇసుక అక్రమరవాణాను అడ్డుకుంటే కేసులు పెట్టిన ఘనత రోజాకే దక్కుతుందన్నారు. నగరి మున్సిపాలిటీ ధర్మాపురంలో 20 కుటుంబాలు, ఇందిరానగర్, ఆదంకాలనీలకు చెందిన 20 మంది ముస్లిం యువత టీడీపీలో చేరారు. బుగ్గఅగ్రహారంలో వైస్ సర్పంచ్ వెంకటేశులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, గుణశేఖర్, బాలాజీ, జ్యోతినాయుడు, శేఖర్, బాబురెడ్డి, వేణు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. సైకిల్ గుర్తు ఓటేయాలంటూ నగరి ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ లత ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అలిమేలు, రాధ, భారతి, అంజేరమ్మ, హేమ, ఉమ, కన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ధర్మాపురంలో టీడీపీలో చేరిన యువత

ఎన్నికల నిబంధనలు పాటించాలి

పూతలపట్టు, మే 8: ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని పూతలపట్టు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చిన్నయ్య కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానపార్టీలు ప్రచారం చేసే సందర్భంలో ఎక్కడా గొడవలు పడరాదన్నారు. మోడల్ కోడ్ యాక్ట్ అమల్లో ఉందనే విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులు మరువరాదన్నారు. ఎక్కడైనా చిన్నపాటి గొడవలు జరిగినా వారిపై పోలీసు యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రిటర్నింగ్ అధికారి అనుమతి లేకుండా పోస్టర్లు అంటించడం వంటి పనులు చేయరాదన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

కార్వేటినగరం, మే 8: కార్వేటినగరం పంచాయతీ పద్మ సరస్సుకు చెందిన కొండూరు దొరస్వామి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

నగర పొలిమేరలో చాటింపు



చిత్తూరు కల్చరల్, మే 8: నగరంలో ఈనెల 14 నుంచి చిత్తూరు నడివీధి గంగమ్మ జాతర చాటు కార్యక్రమం సందర్భంగా అమ్మవారికి బుధవారం నగర పొలిమేరలో అపరాధ చాటింపు నిర్వహించారు. ఈ మేరకు గంగజాతర ఉత్సవ వంశ పారంపర్య ధర్మకర్త సీ.కె.లావణ్యబాబు ఊరేగింపుగా వెళ్ళి పొలిమేర గంగమ్మకు భక్తిప్రపత్తులతో అపరాధ చాటు పూజలు చేశారు. అదే విధంగా గిరింపేట, సంతపేట, మురకంబట్టు, మంగసముద్రం, కొంగారెడ్డిపల్లె, ప్రశాంత్‌నగర్ తదితర ప్రాంతాల్లో పొలిమేర గంగమ్మల అపరాధ చాటు పూజలు జరిగాయి. ఇదిలా ఉండగా ఈనెల 14న చిత్తూరు నడివీధి గంగమ్మ జాతరకు చాటు నిర్వహిస్తున్నామని, ఈనెల 21, 22 తేదీలలో గంగజాతర నిర్వహిస్తున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలియజేశారు.

మామిడి చెట్ల నరికివేత



వెదురుకుప్పం, మే8: వెదురుకుప్పం మండలం మాంబేడుకు చెందిన కృష్ణయ్య పొలంలో ఉన్న మామిడి చెట్లను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసి నష్టం కల్పించారని ఆ గ్రామస్తులు బుధవారం తెలిపారు. సుమారు ముప్పై చెట్లు వరకు నరికివేశారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

శ్రీరంగరాజపురం, మే 8: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబు కోరారు. గురువారం రాత్రి పెద్దతయ్యూరులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబుతో కలసి పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చందురాణి, ఎస్‌ఆర్‌పురం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తులసిమణి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

శ్రీరంగరాజపురం, మే 8: ఎస్‌ఆర్‌పురం మండలం ముద్దికుప్పం సచివాలయాల్లో పనిచేస్తున్న 10, 4, 3, 5, 11 క్లస్టర్లకు సంబంధించిన వలంటీర్లు బుధవారం రాజీనామా పత్రాలను సంబంధిత అధికారులకు అందించారు.

నరసింహాపురంలో ఐదుగురు ...

పాలసముద్రం, మే 8: మండలంలోని నరసింహాపురంలో ముగ్గురు వలంటీర్లు, ఆముదాలలో ఒకరు, వెంగళరాజుకుప్పంలో ఒకరు తమ రాజీనామా పత్రాన్ని పంచాయతీ కార్యదర్శులకు బుధవారం సమర్పించారు. వైసీపీ నాయకుల ఒత్తిడితో రాజీనామాలు చేసినట్లు సమాచారం.

ఇరువర్గాల ఘర్షణ

తవణంపల్లె: ఇరు వర్గాలు ఘర్షణ పడిన ఘటనపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. తెల్లగుండ్లపల్లెలో వైసీపీకి చెందిన కృష్ణమూర్తి, రమేష్, వినోద్ అదే గ్రామానికి చెందిన కార్తీక్, భరత్, శివలు ఘర్షణ పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకొన్నారు. పరస్పర ఫిర్యాదు మేరకు ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వైసీపీ అభ్యర్థి ఎర్రచందనం స్మగ్లరని అందరికీ తెలుసు

అసత్య ఆరోపణలపై కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధమా..? ● గురజాల జగన్మోహన్ నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న గురజాల జగన్మోహన్, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గురజాల ప్రతిమ, సీకే బాబు కుమారుడు సీకే సాయికృష్ణ

చిత్తూరు సిటీ, మే8: చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి ఎర్రచందనం స్మగ్లరని ప్రజలందరికీ తెలుసని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ చెప్పారు. బుధవారం జీజేఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక విజయానంద రెడ్డి, ఆయన అనుచరులు తనపై సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. ఎర్రచందనం అక్రమరవాణా, లాటరీ టికెట్లు, సారా, ఇతర రాష్ట్రాల మద్యం అక్రమంగా విక్రయించడం, ప్రకృతి సంపదను కొల్లగొట్టడం వంటి పనులు విజయానంద రెడ్డి, ఆయన అనుచరులు చేస్తున్నారు. వీటన్నింటిపై కాణిపాకంలో ప్రమాణం చేయడానికి విజయానంద రెడ్డి సిద్ధమా?' అని సవాల్ చేశారు. విజయానందరెడ్డి ఎన్నికల అఫిడవిట్‌లో తనపై 14కు పైగా కేసులున్నాయని ఆయనే చెప్పారు. సోషల్ మీడియాలో నా వ్యక్తిగత చిత్రాలను పోస్టుచేసి, అసత్యప్రచారం చేయడం తగదు' అని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, పార్టీ చిత్తూరు పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు సునీల్ కుమార్, నేతలు అట్లూరి శ్రీనివాసులు, దయారాం, అశోక్ ఆనంద్ యాదవ్, ఆరిఫ్, విజయకుమార్ పాల్గొన్నారు.

● గురజాల జగన్మోహన్ సతీమణి ప్రతిమ, పార్టీ తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరితో కలసి 48వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగనోహ్మన్, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద రావును గెలిపించాలని కోరారు.

● సీకే బాబు కుమారుడు సీకే సాయికృష్ణా రెడ్డి 30, 40, 41 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.

గుడిపాల : మండల వైస్ ఎంపీపీ గోపీ యాదవ్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో అభివృద్ధి కార్యక్రమాలేవీ జరగలేదని, ప్రజలకు న్యాయం చేయలేకపోయానని, అందుకే టీడీపీలో చేరానని తెలిపారు.

ఓటుతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించండి

జీడీ నెల్లూరు టీడీపీ అభ్యర్థి థామస్



ఓటర్లతో థామస్ కరచాలనం

కార్వేటినగరం, మే8: ఓటు అనే ఆయుధం తో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని జీడీ నెల్లూరు టీడీపీ అభ్యర్థి డాక్టరు థామస్ ఓటర్లకు పిలుపునిచ్చారు. గోపిశెట్టిపల్లి పంచాయతీ ఈదువారిపల్లెలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. జీడీ నెల్లూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ పరిశీలకుడు నారాయణరెడ్డి, తెలుగు రైతురాష్ట్ర కార్యదర్శి జనార్ధన్‌రాజు, చిత్తూరు పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షుడు నాగేశ్వరరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు చెంగల్ రాయల్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, తిరుమలనాథ్, రవియాదవ్, దాము, పళనిరెడ్డి, చెల్లయ్య, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పెనుమూరు : సామిరెడ్డిపల్లి సెగ్మెంట్‌లో టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రుద్రయ్యానాయుడు, హరిబాబు నాయుడు, కార్జాల అరుణ, మనోహర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, తలారి రెడ్డెప్ప, చిరంజీవిరెడ్డి, కిషోర్, సురేష్, జనసేన నాయకులు శ్రీనివాసులు, బీజేపీ నాయకులు వాసుదేవనాయుడు, పాండు,ధనరాజ్, నాదముని పాల్గొన్నారు.

పాలసముద్రం : మండలంలోని బాలకృష్ణాపురం, ఆముదాల పంచాయతీల్లో చిత్తూరు పార్లమెంటు టీడీపీ కార్యదర్శి వాసునాయుడు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్ళి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, ఎంపీ అభ్యర్థి ప్రసాదరావులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్ రాజు, అరుళ్‌నాథన్, బుజ్జినాయుడు, వెంకటేష్ నాయుడు, మణి నాయుడు, భాస్కర్ నాయుడు, జె. విజయ్‌కుమార్, సాంబశివన్ తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం : ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, ఎంపీ అభ్యర్థి ప్రసాదరావుల గెలుపు కోసం సైకిల్ గుర్తుపై ఓట్లేయ్యాలని టీఎన్‌ఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు బండి డిలీప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం వెదురుకుప్పం మండలం అయ్యన్నగారిపల్లె, దామరకుప్పం, జీటీకండ్రిగ, మొండివెంగనపల్లె గ్రామాల్లో టీడీపీ శ్రేణులతో కలసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి పి.మోహన్‌మురళీ, టీఎన్‌టీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: కొత్తవెంకటాపురం పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ భార్య శాంతిరెడి ఇంటింటికి వెళ్ళి ఎమ్మెల్యేగా థామస్, పార్లమెంట్ అభ్యర్థిగా ప్రసాదరావులను గెలిపించాలని విన్నవించారు. సర్పంచ్ బొడపాటి కనకమ్మ పాల్గొన్నారు. పాతవెంకటాపురంలో టీడీపీనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేతలు రాంబాబురెడ్డి, స్వామిదాస్, దేవసుందరం, అశోక్ నాయుడు, మోహన్‌నాయుడు, శ్రీనివాసులునాయుడు, బాబునాయుడు, ప్రభురెడ్డి, నరసింహులునాయుడు, అర్జున్‌నాయుడు, ఎల్లాపల్లె మోహన్‌నాయుడు, కేతినేని లోకేష్‌నాయుడు, సందీప్, గరిగెలపల్లె సుధాకర్‌నాయుడు, శివకుమార్, పదకుమార్, పీటర్, కుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్‌పీ జయప్రకాష్



టీడీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ కుమారుడు గాంధీ, అనుచరులు - శేషాపురంలో ప్రచారం

బంగారుపాళ్యం, మే 8: చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్‌పీ జయప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని శేషాపురం, శెట్టేరి, నలగాంపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించి టీడీపీ అభ్యర్థులైన దగ్గుమళ్ళ ప్రసాదరావు, మురళీమోహన్‌లను గెలిపించాలని కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు జయచంద్ర నాయుడు, ఎన్‌ఆర్‌ఐ విక్రమ్, నాగేశ్వరరావు, మునిరత్నం, ప్రసాద్ నాయుడు, కోకా గీత, రాధిక, కృష్ణకుమారి, దేవయాణి, మహిళలు పాల్గొన్నారు. అలాగే మొగిలివారిపల్లె ఆదిఆంధ్రవాడకు చెందిన మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం కుమారుడు గాంధీ, అతని అనుచరులు టీడీపీలోకి చేరారు. అలాగే ఎద్దులవారిపల్లెకు చెందిన 10 దళిత కుటుంబాలు క్లస్టర్ ఇన్‌చార్జి ఎన్‌పీ ధరణి నాయుడు ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు.

ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేయాలి

నగరి మే8:ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేయాలంటూ నగరి పట్టణ టీడీపీ నాయకులు బుధవారం నగరి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. వైసీపీ ప్రభుత్వం రైతులపై కక్ష సాధింపుతో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల భూమికి చెందిన పాస్‌పుస్తకాలలో ముఖ్యమంత్రి ఫొటో వేయడమే గాక భూమి పత్రాలను ప్రభుత్వం వద్ద ఉంచుకోవడం దారుణమన్నారు. రైతు తన అవసరానికి భూమి అమ్ముకునే వీలు లేకపోవడమేగాక, ఆ భూమిని ప్రభుత్వం తనఖా పెట్టుకునే అవకాశమున్నందున తక్షణం ఆ చీకటి చట్టాన్ని రద్దు చేయాలని వారు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్‌బాబు జ్యోతినాయుడు, శ్రీనివాసన్, గుణశేఖర్, కేశవులు, శంకర్, జ్యోతి దొరస్వామి, అశోక్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ 89.82 శాతం

వెదురుకుప్పం, మే 8: గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో బుధవారం వరకు 89.82 శాతం పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నారు. ఎన్నికలకు విధులకు నియమించిన వారు (ఫారం-12), ఎస్సెన్సియల్ సర్వీసెస్ ఉద్యోగులు(ఫారం-12డీ) ఇచ్చారు. మొత్తం 2103 ఓటర్లు ఉండగా అందులో ఫారం-12 కింద 1711, ఫారం-12డీ కింద 392 ఉన్నాయి. మొత్తం పోస్టల్ బ్యాలెట్లు 1889 పోలయ్యాయి. వీటిలో 1540(ఫారం-12), 349(ఫారం-12డీ) పోలైనట్లు తెలుస్తోంది. మొత్తం 89.82 శాతం పోలైంది. ఇందులో ఫారం-12తో 90శాతం, ఫారం-12డీతో 89.03శాతం పోలైంది. కాగా ఈ నియోజకవర్గంలో 32 మంది హోం ఓటర్లు నమోదయ్యారు. వీటిలో 29 ఓట్లు పోలయ్యాయి.

మరమగ్గాలకు 200 యూనిట్లు ఉచితం : కాంగ్రెస్



నగరి, మే 8: కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే మరమగ్గాలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నట్లు నగరి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. నగరి మున్సిపాలిటీ పరిధిలోని పాంరజీవ్‌నగర్, నెత్తం, కీలపట్టు, ఏకాంబరకుప్పం, ప్రాంతాల్లో రాకేష్‌రెడ్డి బుధవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో బాబు, చిరంజీవిరెడ్డి, కుమార్, దివాకర్, వెంకటేష్ కైలాసం, రత్నం పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ గూటికి పాతార్కాడు వైస్ సర్పంచ్

విజయపురం, మే 8: మండలంలోని పాతార్కాడులో వైస్ సర్పంచ్ రమేష్‌యాదవ్ చిత్తూరు పార్లమెంటు అధికార ప్రతినిధి చినబాబు సమక్షంలో బుధవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమగుంటలో వైసీపీ నాయకుడు దిలీప్‌కుమార్ టీడీపీ నాయకుడు లక్ష్మీపతిరాజు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో సురేష్‌రాజు, కుమార్, సతీష్‌కుమార్, మునిరత్నంనాయుడు, చలపతినాయుడు, మోతీలాల్, నరేష్‌పాండ్యన్ పాల్గొన్నారు.

నరసింహారెడ్డికి పలువురి నివాళి



పెనుమూరు, మే 8: జిల్లా వైసీపీ ప్రధానకార్యదర్శి మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త కిరణ్‌కుమార్‌రెడ్డిల తండ్రి, ఎన్‌ఆర్‌ఐ ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి అన్న వీఎం నరసింహారెడ్డి అంత్యక్రియలు బుధవారం స్వగ్రామం పెలికల్లులో నిర్వహించారు. ఆయన మృతదేహానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎంపీ రెడ్డెప్ప, కృపాలక్ష్మి, పూతలపట్టు సునీల్, మాజీ జడ్పీ ఛైర్మన్ సుబ్రమణ్యం, బుల్లెట్ సురేష్, కుమార్‌రాజా, టీడీపీ నాయకులు లోకనాథంనాయుడు, రుద్రయ్యానాయుడు, పరమేశ్వర్‌రెడ్డి, హరిబాబునాయుడు, జిల్లా, నియోజకవర్గ నేతలు గిరిధర్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, గాలిరాజేష్, లోకేశ్‌రెడ్డి, విజయ్‌కుమార్, యశోదారెడ్డి, బాలాజిరెడ్డి, దొరస్వామి తదితరులు నివాళులర్పించారు.

ఐటీఐ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు రూరల్, మే 8: మండలంలోని బీఎన్‌ఆర్ పేట ఐటీఐ కళాశాలలో వివిధ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శాంబమూర్తి తెలిపారు. జూన్ 10లోపు iti.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూన్ 18 నుంచి 26వ తేది మధ్య ఇంటర్వ్యూలకు హాజరవ్వాలన్నారు. సీవోపీఏ, మెకానిక్ డీజిల్, ఎలక్ట్రీషియన్, మెకానిక్, మోటార్ వెహికల్, డీమ్యాన్ సివిల్ కోర్సులు ఉన్నాయన్నారు.

25 కుట్టు యంత్రాల పంపిణీ



చిత్తూరు, మే 8: ఇరువారం డామియేన్ కాన్వెంట్ ఆధ్వర్యంలో సీఎంఎస్ఎస్ఎస్ సహకారంతో 25 మంది మహిళలకు జోయలుక్కాస్ ఫౌండేషన్‌చే కుట్టు మెషీన్లను బుధవారం మేనేజర్ సన్నీస్ పంపిణీ చేశారు. మహిళలకు ఆరు నెలలపాటు ఉచిత శిక్షణ ఇచ్చి కుట్టు మెషీన్లతోపాటు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎంఎస్ఎస్ఎస్ డైరెక్టర్ మనోహర్, సిస్టర్స్ మేరీ, ఇస్సీ, టైలరింగ్ ట్రైనర్ సహాయ మేరీ పాల్గొన్నారు.

పూతలపట్టును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



టీడీపీలో చేరిన కొత్తపల్లి గ్రామస్తులు, తెల్లగుండ్లపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మురళీమోహన్

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్

పూతలపట్టు, మే 8: తనకు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే పూతలపట్టును రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ అన్నారు. బుధవారం ఆయన పోటుకనుమ, అయ్యప్పగారిపల్లె, పాటూరు, తలపులపల్లి గ్రామాల్లో సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను మీ బిడ్డలా భావించి ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పోటుకనుమలో యువకుల ఆధ్వర్యంలో ద్విచక్రవాహనాల ర్యాలీ జరిగింది. పాటూరు పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు యువరాజులు నాయుడు, దొరబాబు చౌదరి, గంగారపు గోపి, హిమగిరి నాయుడు, బాలకృష్ణమ నాయుడు, చంద్రబాబు నాయుడు, కొమ్మినేని చంద్రశేఖర్ నాయుడు, ప్రకాష్ నాయుడు, ఊట్ల నాగరాజు నాయుడు, యువరాజు, చంద్రమౌళి పాల్గొన్నారు.

తవణంపల్లె : మండలంలోని తెల్లగుండ్లపల్లెలో ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే తెల్లగుండ్లపల్లెలో ఓటర్లను బెదిరించి, లోబరుచుకోవాలని చూస్తున్నారన్నారు. దౌర్జన్యం చేసిన వారిని వదిలి దెబ్బలు తగిలిన వారిపై కేసులు బనాయించడం దారుణమన్నారు. తెల్లగుండ్లపల్లె విషయంపై ఎస్పీ దృష్టికి తీసుకువెళతామన్నారు. కార్యక్రమంలో గాలి దిలీప్‌కుమార్, వెంకటేష్‌చౌదరి, సర్పంచ్ మాధవి, మోహన్‌నాయుడు పాల్గొన్నారు.